


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 21-03-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 163 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఐదేళ్లు ఇవ్వండి..

# 70ఏళ్ల వృద్ధి చేస్తాం

### ప్రధాని నరేంద్రమోదీ



ఖరగ్‌పూర్ : పశ్చిమబెంగాల్‌లో ఐదేళ్లు తమకు అవకాశం ఇస్తే.. 70ఏళ్ల అభివృద్ధి చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఖరగ్‌పూర్ ర్యాలీలో పాల్గొన్న మోదీ బెంగాల్ సీఎం మమతపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సభకు వచ్చిన ప్రజల ఉత్సాహాన్ని చూస్తే రాబోయే ఎన్నికల్లో బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయంగా కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

'ఈ రోజు భాజపాను ఆశీర్వదించడానికి ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఈ సారి బెంగాల్‌లో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే విషయాన్ని మీ ఉత్సాహమే చెబుతోంది. బెంగాల్ ఉజ్వల భవిష్యత్తు కోసం భాజపా ప్రభుత్వం ఎంతో అవసరం. రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాటంలో 130 మంది కార్యకర్తలు తమ ప్రాణాల్ని త్యాగం చేశారు. దిలీప్ ఘోష్ లాంటి వ్యక్తి ఇక్కడ మా పార్టీకి అధ్యక్షుడుగా ఉన్నాడని చెప్పుకోవడానికి నాకు గర్వంగా ఉంది. ఆయన్ను చంపేందుకు ఎన్నో దాడులు జరిగాయి. కానీ ఆయన మాత్రం బెంగాల్ భవిష్యత్తు కోసం శ్రమిస్తూ.. రాష్ట్రంలో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు' అని మోదీ తెలిపారు.

**టీఎంసీ క్రూరత్వానికి పాఠశాల**

'బెంగాల్ ప్రజలు ఎంతో నమ్మకంతో దీదీకి అధికారం అప్పగిస్తే.. ఆమె తిరిగి వారికి అవినీతిని ఇచ్చారు. టీఎంసీ పార్టీ క్రూరత్వానికి పాఠశాల వంటిది. ప్రజలను వేధించి, ఇబ్బందులు పెట్టడానికి అదో శిక్షణ కేంద్రం. ప్రజలు దీదీని పదేళ్ల పాలన గురించి లెక్కలు అడిగితే ఆమెకు కోపం వస్తుంది. ఆంఫన్ బాధితుల పరిహారం, రేషన్ దోపిడీ, బొగ్గుకుంభకోణం వేటి గురించి అడిగినా జైల్లో పెడుతోంది. బెంగాల్‌లో సువర్ణరేఖ, కంసవతి నదుల్లో అక్రమ మైనింగ్ ఎవరి ఆధ్వర్యంలో నడుస్తుందో ఇక్కడ చిన్న పిల్లలకు కూడా తెలుసు. మేం అధికారంలోకి వచ్చాక అలాంటి వాటన్నింటిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బెంగాల్‌లోని పేదల కోసం గత కొన్నేళ్లుగా 33లక్షల పక్కా గృహాలను కేంద్రం ఆమోదించింది. కానీ ఎక్కడ మోదీ ప్రభుత్వానికి పేరు వస్తుందోనని దీదీ ప్రభుత్వం వాటిని ఇంకా పూర్తి చేయడం లేదు' అని మోదీ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.

**డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో అభివృద్ధి**

'బెంగాల్ యువతకు కీలకమైన పదేళ్లను దీదీ వ్యర్థం చేశారు. గత రాత్రి వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ 50-55 నిమిషాలు ఆగిపోతేనే అందరూ ఆందోళనకు గురయ్యారు. కానీ బెంగాల్‌లో అభివృద్ధి 50-55ఏళ్లుగా ఆగిపోయింది. కాబట్టి మార్పు కోసం మీలో నెలకొన్న అసహనాన్ని నేను అర్థం

తరువాయి 2లో..

## పరిపాలనా విధానాన్ని క్రమబద్ధీకరించాలి

# సమయబద్ధంగా సేవలందించాలి

- కనీస సదుపాయాలను పొందడం కోసం సామాన్యుడు పోరాడే పరిస్థితి రాకూడదని ఆకాంక్ష
- వసతులు పెంచేందుకు 'విశ్వాస ఆధారిత పరిపాలన' రావాలి
- 'బ్రింగింగ్ గవర్నమెంట్స్ అండ్ పీపుల్ క్లోజర్' పుస్తకం అంతర్జాలం ద్వారా ఆవిష్కరణ సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



న్యూఢిల్లీ: ప్రజల జీవితాల నాణ్యతను పెంచడం, సౌకర్యాలను అందించడమే సుపరిపాలనకు గీటురాయి అని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజలకు చేరువై, వారి సమస్యల పరిష్కారంలో మరింత బాధ్యతాయుతమైన పాత్రను పోషించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, అత్యవసర సేవలను క్రమబద్ధీకరించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కనీస సదుపాయాలు పొందేందుకు కూడా పౌరులు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడే పరిస్థితి రాకూడదని ఆకాంక్షించారు.

శనివారం ఉపరాష్ట్రపతి నివాసంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ సమావేశ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి డాక్టర్ ఎం. రామచంద్రన్ రచించిన 'బ్రింగింగ్ గవర్నమెంట్స్ అండ్ పీపుల్ క్లోజర్' పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యకలాపాలను సౌకర్యవంతంగా, పారదర్శకంగా, ఇబ్బందుల్లేకుండా పొందాలని ప్రజలు భావిస్తారన్న రచయిత అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నానన్న ఉపరాష్ట్రపతి, ఈ సదుపాయాన్ని కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు. ఇందుకోసం కేంద్రీయ ప్రజాసమస్యల పరిష్కారం, పర్యవేక్షణ వ్యవస్థ (సీపీజీఆర్ఏఎమ్ఎస్) ద్వారా జవాబుదారీతనాన్ని మరింతగా క్రమబద్ధీకరించాల్సిన అవసరం, నిర్దిష్ట సమయంలో సమస్యను పరిష్కరించడాన్ని ఉపరాష్ట్రపతి నొక్కిచెప్పారు. ప్రభుత్వానితో సామాన్య మానవుడు తన భావాలను పంచుకునేందుకు వీలుగా ఓ వ్యవస్థను

తరువాయి 2లో..

## నీటి ఎద్దడి నివారణ దస్త్రంపై

# మొదటి సంతకం చేసిన జివిఎంసి మేయర్



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ జి. హరి వెంకట కుమారి ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టుటకుగాను, నీటి సరఫరా ఇంజినీరింగు విభాగం ప్రతిపాదించిన ఫైలు పై శనివారం, ఆమె చాంబర్ లో మొదటి సంతకం చేసారు. సుమారు రూ.3.16కోట్ల నిర్వహణ వ్యయంతో 44రకాల పనులను నీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగం వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణ కొరకు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు వేసవిలోత్రాగు నీరు ఎద్దడి తలెత్తకుండా చేసిన ప్రతిపాదిత ఫైలుపై తోలి సంతకం

తరువాయి 2లో..




## జివిఎంసి కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన డా. జి. సృజన

విశాఖపట్నం - మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ గా డా. జి. సృజన శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కాబడిన గౌరవ మేయర్, డిప్యూటీ మేయర్ మరియు ఇతర కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కలసి నగరాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా, నూతనంగా ఏర్పడిన కార్పొరేషన్ సభ్యులకు జివిఎంసి అధికారులు మమేకమై విధులు నిర్వర్తించడానికి కావలసిన అవగాహణ, శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి చట్టబద్ధంగా పనులు చేపట్టడానికి

తరువాయి 2లో..

## కలకలం రేపిన ఉక్కు ఉద్యోగి సూసైడ్ నోట్



గాజువాక: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మహాగర్జనకు సర్వం సిద్ధమైన వేళ.....ఉక్కు ఉద్యోగి శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకుంటానంటూ రాసిన లేఖ కలకలం రేపింది.. గాజువాక ప్రాంతానికి చెందిన శ్రీనివాసరావు ఉక్కు ఫర్నేస్‌లో అగ్నికి ఆహుతవుతానంటూ రాసిన లేఖ లభ్యమైంది.. శ్రీనివాసరావు టేబుల్ వద్ద ఐడీ కార్డు, పర్సు, చరవాణి, లేఖ గుర్తించారు. ఈ లేఖపై పోలీసులు, కార్మికులు వివరాలు సేకరిస్తున్నారు. శ్రీనివాసరావు ఉదయం 5గంటల షిఫ్టుకు ప్లాంట్‌కు వెళ్లినట్టు తెలుస్తోంది. ఆయన కోసం గాలిస్తున్నారు.

**శ్రీనివాసరావు రాసిన సూసైడ్ నోట్ లో ఇలా ఉంది.......**

" ప్రియమైన కార్మిక సోదరులారా.. మనందరం కలసికట్టుగా ఉంటేనే ఈ పోరాటంలో విజయం సాధించగలం. ఈరోజు జరగబోయే ఉక్కు కార్మిక మహాగర్జన ఒక మైలు రాయిగా నిలిచిపోవాలి. 32 మంది ప్రాణత్యాగాల ప్రతిఫలం ఈ ఉక్కు కర్మాగారం. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు పరం కానివ్వొద్దు. నేను నా ప్రాణాన్ని ఉక్కు ఉద్యమం కోసం త్యాగం చేస్తున్నాను. ఈరోజు ఫర్నేస్‌లో అగ్నికి ఆహుతి కావడానికి సాయంత్రం 5.49 గంటలకు ముహూర్తం. ఈ పోరాటంలో ప్రాణత్యాగం నా నుంచి మొదలు కావాలి. జై హింద్ " అని శ్రీనివాసరావు లేఖలో రాసివుంది.

## ఏపీలో 380 కేసులు.. 2 మరణాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా బారిన పడుతోన్న బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో 30,978 కొవిడ్ పరీక్షలు నిర్వహించగా.. 380 కేసులు నిర్ధారణ అయ్యాయి. కొవిడ్ వల్ల గడిచిన 24 గంటల్లో కర్నూలు, ప్రకాశం జిల్లాలో ఒక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల

తరువాయి 2లో..

## ఉక్కు పరిశ్రమను అమ్మే హక్కు

# కేంద్రానికి లేదు

### విశాఖ 'ఉక్కు గర్జన'లో కార్మిక సంఘాల నేతలు



గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అమ్మే హక్కు కేంద్రానికి లేదని కార్మిక సంఘాలు ఆరోపించాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం స్టీల్ప్లాంట్ ప్రధాన ద్వారం వద్ద 'ఉక్కు గర్జన' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ సభలో పాల్గొన్నారు. ఉక్కు పరిశ్రమను అమ్మే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదని కార్మిక సంఘాల నేతలు వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని పేర్కొన్నారు. ప్రైవేటుపర మైతే కార్మిక చట్టాలు కనుమరుగు అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పోరాటానికి దేశ వ్యాప్త మద్దతు లభిస్తుంద న్నారు. దేశంలోని ఉక్కు పరిశ్రమల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కే సొంత గనులు లేవని నేతలు తెలిపారు. కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా స్టీల్ ప్లాంట్ తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ నష్టాల్లో ఉందని ప్రచారం చేస్తున్నారని నేతలు మండిపడ్డారు. స్థూల జాతీయోత్పత్తి బాగా లేనప్పుడు పరిశ్రమలు లాభాలు ఎలా సాధిస్తాయి? ప్రపంచంలోని ఏ ఉక్కు పరిశ్రమకైనా గతేడాది లాభాలు వచ్చాయా? అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొన్ని నెలలుగా విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమే లాభాలు సాధిస్తోందని వారు తెలిపారు. అలాంటి ఉక్కు పరిశ్రమను హక్కు

తరువాయి 2లో..




## అటోలు, బోలోరా లతో ఇసుక అమ్మకానికి అనుమతి ఇవ్వాలని వినతి



సీతమ్మధార : ఇల్లు రిపేర్ల కోసం ఇసుకను ప్రభుత్వ యార్డు నుండి తెచ్చుకొని స్టాక్ పాయింట్ ద్వారా ఆటోలు, బోలోరా ల ద్వారా అమ్ముకునేందుకు అనుమతి ఇప్పించవల సిందిగా మర్రిపాలెం బిల్డింగ్ మెటీరియల్, సప్లయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజుకు వినతిపత్రం సమనర్పించారు.

## పిచ్చుకల పరిరక్షణ ప్రతి ఒక్కరి తక్షణ కర్తవ్యం

### - మన ఇంటి పిచ్చుకల పరిరక్షణ డాక్యుమెంటరీ చిత్రం విడుదల

### - డి. రవి కుమార్, జివిఎంసి - యు ఎన్ డి పి ప్రోగ్రామ్ అఫీసర్



విశాఖపట్నం : పిచ్చుకల పరిరక్షణ ప్రతి ఒకరి తక్షణ కర్తవ్యం అని జివిఎంసి - యు ఎన్ డి పి ప్రోగ్రామ్ అఫీసర్ డి. రవి కుమార్ పిలుపునిచ్చారు.శనివారం ఉదయం ఎమ్ వి పి కాలనీలో ఎ ఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాలలో మన ఇంటి పిచ్చుకల పరిరక్షణ గురించి అర్జున్ కుమార్ రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రం రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ ప్రకాష్ విడుదల చేసిన అనంతరం రవికుమార్ మాట్లాడరు.మానవాళి మనుగడ పర్యావరణ పరిరక్షణతోనే సాద్యమన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర ఆభివృద్ధి లక్ష్యాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఈ అంశాలను గుర్తుంచు కొవలన్నారు.

ప్రాంతీయ భాషల్లో పర్యావరణ పరిరక్షణ చిత్రాల అవసరం చాలా ఉందన్నారు.

పిచ్చుకల పరిరక్షణ మీద చిత్రీకరించిన ఈ చిత్రం ప్రతి ఒక్కరినీ చైతన్య పరిచే విధంగా ఉందన్నారు.

రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ ప్రకాష్ మాట్లాడుతూ తమ తాత ముత్తాతల నుండి పిచుకలు పెంచుతు న్నామన్నారు. ఇవి మనకు, వ్యవసాయ రంగానికిచాలా ఉపకరిస్తాయని అన్నారు. చిత్రాన్ని రూపొందించిన అర్జునకుమర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని,ప్రకృతి వనరులనూ కపాడుకోవాలనే అలోచన ప్రతి ఒకరిలో రగిలించలనె ఆలోచనతో ఈ చిత్రం రూపొందించా మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమెట్ టీమ్ వ్యవస్థాపకులు జేవి రత్నం,కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రావు తదితరులు మాట్లాడరు.

## సిసిరోడ్డుకు శంకుస్దాపనచేసిన సర్పంచ్ పల్లా నాగమణ



పరవాడ: పరవాడ మండలము పెదముషిడివాడ పంచాయితీ పరిధిలో శనివారము ఏడు మరియు ఎనిమిదివార్డుల్లో ఎన్ అర్ జియస్ నిదులు అరులక్షలు రూపాయాలు వెచ్చించి సిసిరోడ్లుకు స్దానికసర్పంచ్ పల్లా నాగమణి శంకుస్దాపన చేసారు. అనంతరము అమె మాట్లడుతూ ఎన్నికల్లో ఇచ్చినహమీలు అన్ని మాటతప్పకుండా, మడంతిప్పకుండా అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తామనీ అని హమీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వము గ్రామాలఅభివృద్దికి పెద్దపీట వేస్తుంది అన్నారు. ఈకార్యక్రమంలో కబడ్డీ అప్పారావు, ఒమ్మిఅర్జున్ ,యలమర్తిబుజ్జి, పల్లారాము నాయుడుతధితర్లు పాల్గోన్నారు.

## ప్రోటోకాల్ ప్రకారమే కలిసాం.... పార్టీ వీడే ప్రసక్తే లేదు




గాజువాక: టీడీపీలో కార్పొరేటర్లగా గెలుపొంది గాజువాక వైసీపీ ఎమ్మెల్యే నాగిరెడ్డిని కలిసిన 7 కార్పొరేటర్లకు టీడీపీ పార్టీ పెద్దలు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ఈ వారంలో వివరణ ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో దీనికి సంబంధించి కార్పొరేటర్లు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ని కలవడం పై శనివారం పార్టీ పెద్దలకు సంజాయిషీ ఇచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గం కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారమే కలిశామన్నారు. వార్డుల అభివృద్ధికి ఎమ్మెల్యేగా తమకు సహకరించాలని తిప్పల నాగిరెడ్డి కోరినట్లు అభ్యర్థులు తెలిపారు. పార్టీ మారే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. 1983 నుంచి టీడీపీని నమ్ముకున్న మేము నేటికీ అదే పార్టీలో కొనసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లేళ్ల కోటేశ్వరరావు, బోండా జగన్, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

## గిట్టుబాటు ధర లేక టమాటా రైతులు దిగాలు



గొలుగొండ : మండలంలో ఉన్న టమాటా రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టమాట పంటపై ఎంతగానో ఆశపడి పంటలు పండించినప్పటికీ రైతులు మాత్రం గిట్టుబాటు ధర లేదని పలు రైతులు ఆవేదన చెందుతున్నారు. కనీసం రైతాంగానికి ప్రభుత్వం కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని సాలికమల్లవరం, జోగుంపేట, మల్లంపేట రైతులు వాపోతున్నారు.

## అదృశ్యమైన యువకుడు ఏలేరు కాలువలో కనిపించాడు



మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామానికి చెందిన ఓ యువకుడు ఈ నెల 18న అదృశ్యమై శుక్రవారం అర్ధరాత్రి సమీపంలో గల ఏలేరు కాలువలో శవమై కనిపించాడు. గవిరెడ్డి వెంకటరమణ బాబు(22) గురువారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై నర్సీపట్నం వెళ్లినట్లు వారు తెలిపారు. అనంతరం మాకవరపాలెం వద్ద ఓ షాపులో టీ తాగి తిరిగి తూటిపాల బయల్లేరినట్టు చెప్పారు. అయితే శుక్రవారం ఉదయం వరకు ఇంటికి చేరకపోవడంతో తల్లిదండ్రులు వెతికారు. ఇంతలో పెద్దిపాలెం ఏలేరు కాలువ గట్టు మీద వెంకటరమణబాబు ద్విచక్ర వాహనంతో పాటు ఏటిఎం, పాన్, ఆధార్ కార్డులు ఉన్నట్లు తెలుసుకొని వెళ్లి చూశారు. దీంతో అనుమానం చెంది నర్సీపట్నం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి ఏలేరు కాలువలో వెతకడం ఆరంభించారు.

## బహుజన యుద్ధభేరికి తరలి రండి

### ఏ ఐ డి ఆర్ ఎఫ్ పిలుపు

విశాఖపట్నం : పలు బహుజన పార్టీలు, సంఘాలు జే ఏసీ పిలుపుమేరకు ఈనెల 22న విజయవాడలో జరగనున్న బహుజన యుద్ధభేరి కార్యక్రమానికి తరలిరావాలని ఏ ఐ డి అర్ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యు డు పట్టా రామచంద్ర రావు, రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాసరావు , జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పట్టా రమేష్ బాబు, మచ్చ కోటేశ్వరరావు లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు .కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి , ఎస్టీ స్కీములు రద్దుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నామని వారు తెలిపారు. విజయవాడలోని అలంకార్ థియేటర్ దగ్గర గల ధర్నాసెంటర్ లోఉదయం10గం.లకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవే టీ కరిస్తూ ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు రిజర్వేషన్స్ లేకుండా చేయాలని కుట్ర సాగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికీ ఎస్సీ, ఎస్టీ చెందిన 16 స్కీములను రద్దు చేసిందని విమర్శించారు. వై ఎస్ ఆర్ సి పి 151 స్థానాలు ఇచ్చి గెలిపిస్తే 70 ఏళ్లుగా ఏ పార్టీ చేయని పనులను ఈ ప్రభుత్వం చేస్తూ ఎస్సీ, ఎస్ టి లకు దగా చేస్తున్నారని విమర్శించారు. బెస్ట్ అవైలబులిటీ స్కీం, భూమి కొనుగోలు పథకం, కులాంతర వివాహాల ప్రోత్సాహం, అంబేద్కర్ విదేశీవిద్య లాంటి అనేక పథకాలను రద్దు చేసి దళితులకు విద్య, ఉపాధిని దెబ్బతీస్తున్నారని తెలిపారు. ఈ పథకాలన్నీ రద్దు చేస్తామని ఎన్నికలకు ముందే ఏమైనా చెప్పారంటూ వారు ప్రశ్నించారు .ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటంలో భాగంగానే ఈ బహుజన యుద్ధభేరి జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది తరలిరాబోతున్నారని వారు పేర్కొన్నారు

మొదటి పేజీ తరువాయి

## ఐదేళ్లు ఇవ్వండి.. 70ఏళ్ల వృద్ధి చేస్తాం

చేసుకోగలను. కేంద్రం, రాష్ట్రంలో భాజపా అధికారంలో ఉన్న చోట ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ తరహాలో సమర్థంగా పనిచేస్తున్నాయి' అని మోదీ స్పష్టం చేశారు.

'రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వస్తే వ్యవసాయ, నీటిపారుదల సహా శీతల గిడ్డంగుల సౌకర్యాలు సైతం అభివృద్ధి చేస్తాం. అంతేకాకుండా రాష్ట్రంలో వైద్య సౌకర్యాలు, గ్రామీణ రహదారులు మెరుగవుతాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. బెంగాల్‌లో మాకు 5 సంవత్సరాలు అవకాశం ఇవ్వండి.. గత 70 ఏళ్లలో పేరుకుపోయిన సమస్యల్ని నిర్మూలిస్తాం. భాజపా డీఎన్ఏలో ఈ గడ్డపై పుట్టిన అశుతోష్ ముఖర్జీ, డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ వంటి మహనీయుల ఆలోచనలు, వారు నేర్పిన సంస్కృతి, విధి విధానాలు ఉన్నాయి' అని మోదీ తెలిపారు.

## ఉక్కు పరిశ్రమను అమ్మే హక్కు కేంద్రానికి లేదు

కేంద్రానికి ఎవరిచ్చారు అని మండిపడ్డారు. ఉక్కు పరిశ్రమ ఎట్టి పరిస్థితి లోను ప్రైవేట్ పరం కానివ్వబోమని అన్నారు. పోరాటాన్ని ఉధృతం చేస్తామని, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటక్ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సీఐటీయూ, ఏఐటీయూసీ, టి ఎన్ టి యూ సి, వైస్సార్ టి యూ సి తదితర కార్మిక సంఘాల నాయకులు మంత్రి రాజశేఖర్, అయోద్యరమ్, ఆదినారాయణ, ఉక్కు ఉద్యోగ కుటుంబాలు,నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణ దస్త్రంపై మొదటి సంతకం చేసిన జివిఎంసి మేయర్

చేయడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ముఖ్యంగా, ట్యాంకర్లు అద్దె కొరకు, నూతన బోర్ వెల్స్ వేయడం, పాత బోర్ వెల్స్ రిపేర్లు, పైపు లైన్లు వేయుట, రిపేర్లు, పంపు సెట్ల రిపేరు, సిల్టు తీయుట, క్రాస్ బండ్ కొరకు పైపు లైను లీకులు అరికట్టుట మొదలైన పనులు చేపడతామని ఆమె పత్రికా ప్రకటన ద్వారా తెలియచేసారు.

## పరిపాలనా విధానాన్ని క్రమబద్ధీకరించాలి సమయబద్ధంగా సేవలందించాలి

రూపొందించాల్సిన అవసరాన్ని పేర్కొన్న రచయిత సూచనను కూడా ఆయన స్వాగతించారు.

'విశ్వాస ఆధారిత పరిపాలన'ను తీసుకురావాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, దీని ద్వారా సేవల నాణ్యతను మరింతగా పెంచేందుకు వీలవుతుందన్నారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు. డిజిటల్ దస్తావేజుల ద్వారా స్వీయ ధ్రువీకృతవ్యవస్థను తీసుకొచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. పన్ను చెల్లింపుల వ్యవస్థను సులభతరం చేయడంతోపాటు పన్ను చెల్లింపుదారులు, అధికారులను కలవాల్సిన అవసరం లేకుండా కేంద్రం తీసుకొచ్చిన పన్ను సంస్కరణలను కూడా ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు.

సాంకేతికాభివృద్ధి ద్వారా ప్రభుత్వాలు ప్రజలకు చేరువవుతున్న విషయాన్ని ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, డిజిటల్ ఇండియా, ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలు, స్వచ్ఛభారత్ వంటి పథకాలకు జియో ట్యాగింగ్ తదితర పథకాలు పరిపాలనలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టాయని పేర్కొన్నారు. పెరుగుతున్న సాంకేతికాభివృద్ధితో పాటు, ప్రతిపౌరుడూ ప్రభుత్వాలు అందించే సౌకర్యాలను పొందేందుకు వీలుకల్పించడంలో మరిన్ని మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సాంకేతికతను సరైన విధంగా వినియోగించుకోవడం ద్వారా తిరుమల దర్శన విధానంలో వచ్చిన సానుకూల మార్పులను ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. అసౌకర్యానికి తావు లేకుండా రోజూ 70 వేల నుంచి లక్ష మంది దర్శనం చేసుకుంటున్న ఆ విధానాన్ని ఆదర్శంగా తీసుకుని, వివిధ రంగాల్లో సానుకూల సాంకేతిక సౌకర్యాలు రావాలని సూచించారు.

పరిపాలన భాషగా మాతృభాషను తీసుకురావలసిన ఆవశ్యకతను ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, ఈ దిశగా చేయాల్సిన ముఖ్యమైన కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. స్థానికంగా ప్రజలు మాట్లాడుకునే భాషనే ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, న్యాయస్థానాలతో పాటు ఇంటా, బయటా విరివిగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.

భారత్‌ను ఓ ఆదర్శవంతమైన దేశంగా మార్చేందుకు, 21వ శతాబ్దంలో ప్రజల ఆకాంక్షలను సాకారం చేసేందుకు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి, దేశాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములు చేయడం ఓ చక్కటి ప్రయోగమని.. స్వచ్ఛభారత్, కరోనా మహమ్మారి సమయంలో ప్రజల భాగస్వామ్యంతో సాధించిన విజయమే ఇందుకు మంచి ఉదాహరణ అని ఆయన గుర్తుచేశారు. 'ప్రజలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా ఉండటమే కాదు, మార్పులో భాగస్వాములుగా ఉన్నప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుంది' అని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి డాక్టర్ ఎం. రామచంద్రన్, మాజీ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా శ్రీ వినోద్ రాయ్, ఎకనమిక్ టైమ్స్ కన్సల్టింగ్ ఎడిటర్ శ్రీ అరుణ్ కుమార్, కోపాల్ పబ్లిషింగ్ హౌస్ నిర్వాహకులు శ్రీ రిషిసేథ్ సహా పలువురు సీనియర్ అధికారులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు అంతర్జాల వేదిక ద్వారా పాల్గొన్నారు.

## జివిఎంసి కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన డా. జి. సృజన

తన వంతు కృషి చేస్తానన్నారు. చట్టంలో పేర్కొన్న విధంగా స్థాయి సంఘం వంటి కమిటీలను ఏర్పాటుచేసుకొని, సమావేశాలు ఏర్పాటుచేసుకొని నగారాభివృద్ధికి కార్యాచరణ అమలుపర్చుతామని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా నూరు శాతం చెత్త నిర్వహణా కార్యక్రమాలు అమలు పరచడం, రోడ్లు రిపేరు చేయడం, త్రాగు నీటి సరఫరా మెరుగుపరచడం వంటి కార్యక్రమాలు అమలు పరచడం చేస్తామని చెప్పారు. కరోనా వైరస్ వ్యాప్తి గూర్చి మాట్లాడుతూ, ప్రజలు చాలా అప్రమత్తంగా ఉంటూ మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం, చేతులు శుభ్రం చేసుకోవడం వంటి కార్యక్రమాలు ఆచరించాలని కోరారు. కరోనా కట్టడిలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకూడదని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. జివిఎంసి వివిధ విభాగాల అధికారులు, జోనల్ కమిషనర్లు హాజరై కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు

## ఏపీలో 380 కేసులు.. 2 మరణాలు

చేసింది. దీంతో రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 8,93,366కి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 7,189కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో రాష్ట్రంలో 204 మంది పూర్తిగా కోలుకోగా.. ఇప్పటివరకు రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 8,84,094కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 2,083 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,47,05,188 కరోనా సాంపుల్స్‌ని పరీక్షించినట్లు ఆరోగ్య శాఖ బులెటిన్‌లో వెల్లడించింది.

# సంస్కార కేంద్రాలు మన హిందూ దేవాలయాలు

### - పూజ లకే పరిమితం కాకుండా ఆలయ అభివృద్ధికి సహకరించండి - టెక్కలి, సోంపేట ప్రాంతాల్లో హిందూ ధర్మ ప్రచార యాత్ర



టెక్కలి : హైందవ ధర్మంలో దేవాలయాలు సంస్కార కేంద్రాల మాదిరిగా పని చేస్తాయని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి అన్నారు. హిందువులంతా పూజలకే పరిమితం కాకుండా ఆలయాల అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర శనివారం సోంపేట, టెక్కలి ప్రాంతాల్లో కొనసాగింది. సోంపేటలో నింభాషిణి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన అనంతరం సోమ పోలమాంబ ఆలయానికి వెళ్లారు. గురువులు స్వరూపానందేంద్ర చేతుల మీదుగా అమ్మవారి ఆలయ ప్రతిష్ట జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సోమ పోలమాంబ, మహాకాళి, మహాదుర్గ అమ్మవార్లు కొలువుదీరిన ఈ ఆలయం నేడు త్రిశక్తి పీఠంగా అలరారుతుండటం ఎంతో సంతోషాన్నిచ్చిందని చెప్పారు. స్కంద మాత కొలువుదీరిన ఆలయం సోంపేటలో ఉండటం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమేనని అన్నారు. అనంతరం ఉమామహేశ్వర సోమేశ్వర స్వామి ఆలయాన్ని స్వామీజీ సందర్శించారు. సోమ పోలమాంబ, సోమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులను ఉద్దేశించి స్వాత్మానందేంద్ర స్వామి అనుగ్రహ భాషణం ఇచ్చారు. సోంపేట పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మికత చైతన్యానికి మూల కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయని ప్రశంసించారు. విశాఖ శ్రీ శారదా పీఠంతో ఈ ప్రాంతానికి ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు ఆ కారణంగానే గురువులు జన్మస్థానమైన దేరసాం గ్రామాన్ని సందర్శించి నేరుగా సోంపేటకు వచ్చి యాత్రను నిర్వహించామని చెప్పారు.

# అభిమాని ఇంటికి వెళ్ళిన వంశీకృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : రేసవానిపాలెం కు చెందిన వంశీ కృష్ణా శ్రీనివాస్ అభిమాని సందల రవికుమార్ ను వైసీపీ విశాఖ నగర అధ్యక్షులు అన్నయ్య వంశీ కృష్ణ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.

రవికుమార్ మాట్లాడుతూ తనని నముక్కున్న అభిమానులుకు, కార్యకర్తలుకు నేను అండగా ఉన్నాను అంటూ ఆప్యాయంగా, ఇంటికి వచ్చి, నాలుగు రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేయుచుకున్న నన్ను (సందల రవికుమార్) పలకరించి, నేను ఉన్నాను నీకు అండగా అని ధైర్యం చెప్పిన మంచి హృదయం కలిగిన మహా నాయకుడు, మంచి మనిషి మన వంశీ అన్న అని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా
# జగనన్న వైయస్సార్ బడుగు వికాసం
### లోక్‌సభలో అరకు ఎంపి మాధవి



కొయ్యూరు : బడుగు బలహీన వర్గాలకు అండగా, ఎస్సీ,ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వరంగా జగనన్న వైయస్సార్ బడుగు వికాసం అని లోక్‌సభలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహించేందుకు జగనన్న వైయస్సార్ బడుగు వికాసం తోడ్పడుతుందని లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన జగనన్న వైయస్సార్ బడుగు వికాసం కార్యక్రమం గురించి తనదైన శైలిలో తన వాణిని ఎంపి మాధవి వినిపించారు. ఎస్సీ, ఎస్టీలు కేవలం శ్రామికులుగా మాత్రమే మిగిలిపోయే కాలం పోయిందని, వారు పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలను ప్రోత్సహించడానికి ఎస్సీలకు 16.2 శాతం, ఎస్టీలకు 6 శాతం వరకు ఇండస్ట్రియల్ పార్కుల్లో భూములు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల కోసం వైసీపీ ప్రభుత్వం 2020-23 ప్రత్యేక పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిందని ఈ సందర్భంగా తెలిపారు. జగనన్న వైయస్సార్ బడుగు వికాసం ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు, రాష్ట్ర ఎప్పుడు, ఎక్కడా జరగని విధంగా కోటి రూపాయల ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు లోక్‌సభలో గళం విప్పారు. వైయస్సార్ పెన్షన్, వైయస్సార్ ఆసరా, అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు ఇన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయంటే దానికి కారణం కేవలం ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని ఎంపి కోరారు. అదే విధంగా అలాగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను దిశా బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం తెలపాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క మహిళ బాలిక ఇబ్బంది పడకూడదనే మహోన్నత సంకల్పంతో సీఎం ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి దిశ ద్వారా వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క మహిళకు, విద్యార్థినికి ఎటువంటి ఇబ్బంది రాకూడదని దిశ చట్టం కోసం ఏపి అసెంబ్లీలో 2019లో బిల్లును పెట్టి ఆమోదించారన్నారు. దానిపై కేంద్రం కొన్ని సూచనలు చేయడంతో ఏపి దిశ చట్టం -2020 కొత్త బిల్లుని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు ధైర్యంగా ఉన్నారంటే కేవలం దిశా బిల్లు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడమేనన్నారు. కావున దిశ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు.

# వాణిజ్యాన్ని ప్రజల సంస్కృతులు ప్రభావితం చేస్తాయి
### విదేశీ భాషల అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి





ఆంధ్రవిశ్వవిద్యాలయం : వాణిజ్య రంగాన్ని దేశ సంస్కృతి ప్రభావితం చేస్తుందని ఏయూ విదేశీ భాషల అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి అన్నారు. శనివారం ఉదయం ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూఎస్ఐబి)లో విద్యార్థుల నుద్దేశించి ఆయన కల్చరల్ కమ్యూనికేషన్ అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా విభిన్న దేశాలలో వాణిజ్య విధానాలు, సంబంధాలు రీతులను వివరించారు. అమెరికా, యుకె,జపాన్, ఆసియా దేశాలు, చైనా తదితర దేశాలను ఉదహ రిస్తూ వైవిధ్యత, సారూప్యతలను తెలియజేశారు. పలు దేశాలు సామాజిక నియమాలను పాటిస్తాయన్నారు. వ్యాపార, వాణిజ్య రంగంలో పరస్పర నమ్మకం, పారదృకత ఎంతో ప్రధానమన్నారు. ఓరియంటల్ కల్చర్, ఆక్సిడెంటల్ కల్చర్‌ల ప్రాధాన్యతలు వివరించారు. మన అనుభవాలు, వైఖరులు, ప్రవర్తనల ప్రభావం ఉదాహరణలతో విపులీకరించారు. సంస్కృతిని తెలి య చేసే కేంద్రాలుగా కుటుంబం, పాఠశాల, మత సంబంధ స్థలాలు, సామాజిక మాధ్యమాలు నిలుస్తున్నా యన్నారు. భారతీ య కుటుం బం విశిష్టత, బలమైన సాంసృతిక పునాదులను నిర్మిస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

# వీరుమామ ఆధ్వర్యంలో లెట్స్ సపోర్ట్ షణ్ముఖ ప్రియ నినాదం



విశాఖపట్నం : మన తెలుగు అమ్మాయి, ముఖ్యంగా విశాఖపట్నం నుండి వెళ్లి ఇప్పటికే ఎన్నో జాతీయ చానెల్స్ నిర్వహించిన పాటల పోటీలలో విజేతగా నిలిచిన షణ్ముఖ ప్రియ ఇప్పుడు ఇండియన్ ఐడల్ పోటీలో తుది పది మందిలో ఉండటం మన తెలుగు వారందరకీ గర్వ కారణమని ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ అన్నారు. 2008 లో సరిగమ లిటిల్ చాంప్స్ నుండి తనకున్న పరిచయం తో ఈ కాంపెయిన్ ను ప్రారంబిస్తున్నానని వీరుమామ తెలిపారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు గంటల శ్రీను బాబు మాట్లాడుతూ షణ్ముఖ ప్రియ ను ఇప్పుడు ప్రపంచమంతా వో అంటూ చూస్తుందని, కార్యక్రమానికి వొచ్చిన ప్రతి అతిధి మంత్ర ముగ్దులవుతున్నారని, ఎన్నో లక్షల మంది కల ఇండియన్ ఐడల్ అవ్వడం,అలాంటిది మన షణ్ముఖ ప్రియ మరి కొద్ది మెట్లు దాటితే విజేత గ అవుతుందని, దానికి ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్క తెలుగు వారు ఏకమై షణ్ముఖ ప్రియ కు సపోర్ట్ చేయవల్సిన సమయం వొచ్చిందని , మన వోటింగ్ తో చిన్నారిని విజేతని చేద్దామని, తమ్ముడు వీరుమామ ఎంతో మంది కళాకారులకి బాసట గ నిలిచారని, ఇప్పుడు ఈ చిన్నారి విజేత గ నిలవాలనే దృఢ సంకల్పంతో ప్రతి ఒక్కరికి చేరేలా మన మీడియా సోదరులు కూడా మంచి ప్రచారం చేసి మన వొంతు సహాయం చేద్దామని అన్నారు. షణ్ముఖ ప్రియ తండ్రి ఐన వీణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మా టీవీ సూపర్ సింగర్ ,స్టార్ విజయ్ తమిళ్ సూపర్ స్టార్స్ విజేత గా,ఈటీవీ పాడుహ తీయగా,మా టీవీ సూపర్ సింగర్ విజేత గా,జీ టీవీ హిందీ సరిగామప లిటిల్ చాంప్స్ రన్నర్ అప్,వాయిస్ ఇండియా కిడ్స్,తమిళ్ సూపర్ సింగర్ జూనియర్ త్రీ,స్టార్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్, సరిగామప నువ్వా నేనా వంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన ఇప్పటి వరకు నిలిచిందని,ఇప్పుడు ముంబై లో ఇండియన్ ఐడల్ విజేత అవ్వడానికి ఇంకెంతో దూరం లేదని, ఇప్పుడు పాపా, న భార్య అక్కడే ఉన్నారని, వీరుమామ , మనం రెండు తెలుగు రాష్ట్రాల వారికి ఒకసారి మనం చెప్తే బాగుంటాదని అనడం తో ఈ కార్యక్రమానికి వొచ్చానని,న బిడ్డకు మీ ఆసిస్సులు ఇస్తారని, అలాగే ఈ కాంపెయిన్ ను అందరు షణ్ముఖ ప్రియ విజేత అయ్యేలా అప్ డౌన్లోడ్ చేస్కుని ఓట్లు వేయొచ్చని, లేదంటే ఫస్ట్ క్రై .కం నుండి కూడా ఓట్లు వేసి గెలిపంచ వొచ్చని అన్నారు. అనంతరం "లెట్స్ సపోర్ట్ షణ్ముఖ ప్రియ" పేరుతో గోడ పత్రిక ఆవిష్కరించారు.



*గ్రేటర్ విశాఖ 46వ వార్డు కార్పొరేటర్ కటుమురి సతీష్ వారి సతీమణి ని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలే బోకెతో , శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేసిన 46 వ వార్డు కటుమురి సతీష్, జోహార్ లాల్ నవోదయ విద్యాలయంలో తన విద్యాభ్యాసం చేసిన స్కూల్ , నుంచి నేను కార్పొరేటర్ ఎంపికనూ చుసి నన్ను గూర్తించి నవోదయ స్కూల్ ప్రిన్సిపల్ సంజెయ్‌కుమార్, ప్రాధ్యమునా, మహేష్, అండ్ టిచర్స్ వచ్చి నన్నూ అభినందించి శుభకాంక్షలు తెలిజెశారు.*

**పవిత్ర లింగాలు... పంచారామాలు..!**

*వార్త 4లో...*

# సూయజ్ ఫామ్ ను సందర్శించిన అదనపు కమిషనర్



విశాఖపట్నం :- జివిఎంసి నాలుగవ జోన్ లో గల సూయజ్ ఫామ్ ను శనివారం, జివిఎంసి అదనపు కమిషనర్ వి. సన్యాసి రావు సందర్శించారు.

సూయజ్ ఫామ్ లో పచ్చదనాన్ని పెంపొందించాలని, చెత్త నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు చెత్త కుప్పలను డంపింగు యార్డుకు తరలించాలని సూయజ్ ఫామ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఎటువంటి దుర్వాసన రాకుండా చూడాలని సూయజ్ ఫామ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ ను ఆదేశించారు. ఈ పర్యటనలో నాలుగవ జోన్ శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్ స్పెక్టరు, సచివాలయ శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేరు శ్రీధరును కలిసి పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చిన వైసీపీ నాయకురాలు బంతికోల పద్మ



సబ్బవరం: డిప్యూటీ మేరు శ్రీధరు ని మర్యాద పూర్వకంగా కలిసి సబ్బవరం మండల వైసీపీ నాయకురాలు బంతికోల పద్మ శనివారం వైజాగ్ లో డిప్యూటీ శ్రీధర్ బాబుని ఆయన చాంబరులో కలసి వైసీపీ నుండి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయనను అభినందించి పుష్పగుచ్ఛాలను ఇచ్చారు సాలువా కప్పి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు స్థానిక సంస్థలు మరియు పురపాలక కార్పొరేషన్ ఎన్నికలలో వైసీపీ ఘన విజయం సాధించినందుకు ఆమెజగనన్నకు శుభాకాంక్షలు. తెలిపారు.

# జీవీఎంసీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వైకాపా నేతలుపై సపెన్షన్ వేటు



గాజువాక: గడిచిన జీవీఎంసీ ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గంలో వైస్సార్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన పార్టీ నేతలను నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పంచకర్ల రమేష్ బాబు సస్పెన్షన్ చేశారు. గాజువాక టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కాంగ్రెస్ పార్టీ నీతి, నిజాయితీ, క్రమశిక్షణ తో కలిగిన పార్టీ అని ఇలాంటి పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని క్షమించేది లేదని, అలాగే పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిలో 66 వార్డు నుంచి సౌకత్ అలీ, 76 వార్డు నుంచి రంభ నారాయణ మూర్తి, చిక్కల సత్యనారయణ, అగనంపూడి నుంచి పూర్ణశర్మ ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు చెప్పారు.

ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీ నుంచి బహిష్కరించిన వ్యక్తులు మేము ఇంకా ఆ పార్టీ లోనే ఉన్నాము అని ప్రజలను మోసం చేస్తే వారిపై చట్టపరమైన యాక్షన్ తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పల దేవన్ రెడ్డి, గెలిచిన కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 11 వార్డు కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



నర్సీపట్నం : కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత మొట్టమొదటి పుట్టినరోజు వేడుకలు ప్రజల్లో చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని 11వ వార్డు కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం తెలిపారు. గెలుపొందిన తర్వాత ప్రజలు అభిమానులు పార్టీ కార్యకర్తలు తమ వార్డులో నుంచి వచ్చి శుభాకాంక్షలు తెలపడం మరుపురాని అనుభూతిని ఇచ్చిందన్నారు. ప్రత్యేకంగా వైఎస్ఆర్సిపి నాయకులు మీసాల సత్యనారాయణ గుడివాడ చిననాయుడు,బేతి రెడ్డి విజయ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విజయభాను సంపాదకీయం

## జగం మారుతున్నది జనానికి చెప్పండి

దేశంలో ఒక రకమైన సంధి దశలో కీలకమైన ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చిన నాటి ప్రధాని పీవీ నరసింహారావు.. ఆ ఫలితాలు ప్రజలకు మేలు చేయాలని ఆశించారు. స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాల ద్వారా దేశంలో ఏం మార్పులు వస్తాయనేది ప్రజలకు వివరంగా అర్థం కావాలని కోరుకున్నారు. అందుకు ప్రభుత్వ యంత్రాంగానికి తోడు ప్రజా సంబంధాల రంగం తోడ్పాటు ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు. 1992 నవంబర్ 13న న్యూఢిల్లీలో జరిగిన 15వ అఖిల భారత ప్రజా సంబంధాల సదస్సులో తన భావాలను పంచుకున్నారు. ఆ ప్రసంగానికి తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ సంయుక్త సంచాలకుడు కన్నెకంటి వెంకటరమణ సంక్షిప్త అనువాదమిది.

ప్రజాసంబంధాల రంగంలో అపార అనుభవం కలిగిన మీ అందరి మధ్యకు వచ్చి నేను చెప్పదలచుకున్న విషయం ఒకటుంది. ఒక విషయాన్ని ప్రజల మనసుల్లోకి చొచ్చుకుపోయేలా చేసి, వాళ్ల నమ్మకాన్ని ప్రభావితం చేసే శక్తి మీకుంది. మీ సామర్థ్యాలకు, నైపుణ్యాలకు ఉన్న శక్తి అది. ఇప్పుడు నేను ఈ దేశానికి ఏది అవసరమో, ఈ ప్రపంచానికి ఏది అవసరమో, దేనినైతే నేను పూర్తిగా విశ్వసించానో, ఈ దేశ ప్రజలు కూడా పూర్తిగా విశ్వసించగలరని నమ్ముతున్నా.. దానిని నేను అమ్ముతున్నాను. ఈ దేశంలో మనం ఇప్పుడు చేస్తున్న పని సరైన పని అని, ఆ పని చేయడానికి ఇదే తగిన సమయమనే విషయాన్ని అమ్ముతున్నాను. అదే నమ్మకంతో నేను ఇవ్వాళ మీ ముందుకు వచ్చాను. నేను ఏదైతే చెప్పలేకపోతానో, ప్రజలకు అర్థం చేయించలేకపోతానో ఆ విషయాలు ప్రజలకు అర్థం చేయించడంలో మీ అనుభవం చాలా అవసరమని ఆశించి మీ ముందుకువచ్చాను.

ఇప్పుడు మేం చేస్తున్న ఆలోచనలు, చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలందరికి, ప్రపంచం మొత్తానికి అర్థమయ్యేలా చేయాలంటే ఇంకా చాలా చేయాలి. చాలా దూరం పయనించాలి. ఎన్నో దశాబ్దాలుగా మనం మాట్లాడుతున్న ఒక నూతన అంతర్జాతీయ సమాజం ఇవ్వాళ అందరికీ కనబడుతున్న ఒక వాస్తవం. తేడా ఏమిటంటే- సానుకూల వాతావరణం లేనప్పుడు మనం ఏదైతే మాట్లాడామో, దానినే మనం ఇప్పుడు సానుకూల వాతావరణంలో మాట్లాడాల్సి రావడం. ఇవ్వాళ, ప్రపంచం తన భాష మార్చుకున్నది. మనం దానిని మార్చాల్సిన పని లేదు. మనం ఎన్నో ఏళ్లుగా ఏదైతే మాట్లాడామో, అదే పరిభాషను ఇవ్వాళ మొత్తం ప్రపంచం మాట్లాడుతున్నది. ఒక్కసారి చరిత్రలోకి వెళ్లి చూడాలని అనుకుంటే- శతాబ్దాలు, శతాబ్దాల వెనక్కి చూడాలనుకుంటే - మనం మాట్లాడిన శాంతి, మనం మాట్లాడిన సహకారం, మనం మాట్లాడిన అహింస - ఇలాంటి పదాలన్నీ ఇవ్వాళ ఫ్యాషన్ పదాలుగా మారిపోయాయి.

ఇప్పుడు అందరూ మాట్లాడుతున్నది సహకారం, చర్చ. ఉత్తర దక్షిణ ధ్రువాల మధ్య సర్దుబాటు ధోరణి. సంపన్న, పేద వర్గాల మధ్య అంతరం తగ్గించడం. తమకు కావాల్సినదానికన్నా ఎక్కువ ఉన్నవాళ్లు, తమకు అవసరం ఉన్నదానికంటే కూడా తక్కువ ఉన్న వాళ్ల మధ్య అంతరం తగ్గించడంపై సర్దుబాటు: వినాశకర సాంకేతికత వినియోగంతో ప్రకృతిని దుర్వినియోగం చేసినవాళ్లు- ప్రకృతికి హాని కలిగించని పరిశుద్ధ సాంకేతికత ఆసరాగా ప్రకృతితో సహజీవనం చేసేవాళ్ల మధ్య సర్దుబాటు: వేల సంవత్సరాలుగా ప్రకృతితో కలిసి బతుకుతున్న వాళ్లున్నారుబీ ప్రకృతి నాశనం కాకుండా ఉండే పద్ధతులు, సానుకూల సాంకేతికత కోసం ఇలాంటివాళ్లు ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఇలాంటి సంధికాలంలో మనం ఇప్పుడున్నాం. ఇలాంటి అంశాలన్నిటికీ, ఘర్షణపూరిత వైఖరితో కాకుండా చర్చల ద్వారా పరిష్కారం వెతుక్కోవాల్సిన సమయం ఇది. ఇప్పుడు కావాల్సింది ఆలోచనల కలయిక. పొద్దనకా, రాత్రనకా ఆయా అంశాల మీద విభేదించేవాళ్లతో మాట్లాడుతూ, వాళ్లను ఒక అంగీకార వేదిక మీదకు తీసుకురావాల్సిన అవసరం ఇది. ఈ కొత్త పనిని ఇప్పుడు తలకెత్తుకోవాలి. ప్రజా సంబంధాల వ్యవహారాలను సంప్రదాయ ధోరణిలో చూసే వ్యక్తుల ఊహకు కూడా అందని రీతిలో కొత్త రకం ప్రజా సంబంధాలు దానికి అవసరం. దానికోసం, మీరు కొన్ని కొత్త విషయాలు నేర్చుకోవాల్సి రావచ్చు.

మీ అనుభవాన్ని మరింత మెరుగుపరచుకోవాల్సి రావచ్చు. ఈ రంగంలో మీరంతా కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తూ ఉన్నారు. ఇలా పనిచేస్తున్న క్రమంలో, మీలో కొంతమంది పాత తరం నిపుణులతో కూడా కలిసి పనిచేసి ఉండవచ్చు. ప్రజా సంబంధాల పనులు కొత్త పంథాలోకి వెళ్ళేటప్పుడు కొన్ని కొత్త నైపుణ్యాలు అవసరమవుతాయి. ప్రజలను ఒప్పించడానికి కొత్త పద్ధతులు అవసరమవుతాయి.

## నూతన మేయర్ కు శుభాకాంక్షలు తెలిపిన జివిఎంసి డి.ఇ.ఓ.లు



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కు ఇటీవల జరిగిన కార్పోరేషన్ ఎన్నికలలో మేయర్ పదవికి ఎన్నిక కాబడిన శ్రీమతి గోలగాని హరి వెంకట కుమారి ని జివిఎంసి డేటా ఎంట్రీ ఆపరేటర్ల బృందం గౌరవ సూచికంగా కలసి అభినందనలు తెలిపారు. జివిఎంసి చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తామని సంఘ సభ్యులు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ పై

# పిల్లలు అవగాహన కలిగి ఉండాలి

*- కొనసాగుతున్న శ్రీశ్రీ సాయి సరిగమప వేసవి శిక్షణా శిబిరాలు*





సీతమ్మధార : పర్యావరణ పరిరక్షణపై చిన్నతనం నుండే పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చిన్నారులకు పర్యావరణం పై అవగాహన కలిగించవలసిన బాధ్యత తల్లిదండ్రులు పైన, ఉపాధ్యాయుల పైన ఉందని శ్రీ శ్రీ సాయి సరిగమప వ్యవస్థాపక అధ్యక్షురాలు హర్షవల్లి పేర్కొన్నారు.

శ్రీ శ్రీ సాయి సరిగమప లలిత కళాతోరణం ఉచిత వేసవి శిక్షణాకార్యక్రమాలలో భాగంగా శనివారం స్టానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ఈనాడు సీతమ్మ ధార నందు విధ్యార్థులకు భారాతీయ సంస్కృతి సంప్రదాయం స్త్రీ పాత్ర, మాతృ స్వామిక కుటుంబ వ్యవస్థ, అమ్మ గొప్పతనం..పర్యావరణ పరిరక్షణ పిల్లల భాద్యత..మ్యూజిక్ ధెరపీ .. విధ్యార్థులకు వివరించి ... విద్యార్దులకు వక్రుత్వము..డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ...గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ఇటీవల సురభి ప్లాస్టిక్ వారు అందించిన వాటర్ బాటిల్స్ సుమారు 35 మంది విద్యార్థులకు అందించడం జరిగింది. శ్రీశ్రీ సాయి సరిగమప కార్యక్రమాల మీద నమ్మకం విశ్వాసాన్ని ఉంచి సురభి ప్లాస్టిక్ష్ పుర్ణా మార్కెట్ వారందించిన సహాయ సహకారాలకు పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూ .. శ్రీ శ్రీ సాయి సరిగమప కార్యక్రమంలో భాగస్వామ్యం వహించిన వారందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని హర్షవల్లి పేర్కొన్నారు.

## చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు



నర్సీపట్నం : నూతనంగా ఎన్నిక కాబడిన నర్సీపట్నం మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మికి శనివారం మున్సిపల్ సిబ్బంది టౌన్ప్లానింగ్ సూపర్వైజర్ నారాయణ తదితరులు బలిఘట్టం వచ్చి పుష్ప గుచ్చాలు ఇచ్చి ,స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ జయరాజు, రిటైర్డ్ ఎంఈఓ రమణయ్య మాస్టారు తదితరులు జిఎన్ఆర్ కు సహోదరి అయిన ఆదిలక్ష్మి కి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## కవి సమయం

### 'సంస్కరించుకుందాం'

అంకితభావం... త్యాగనిరతి... సేవా ధృక్పథం లాంటి
ఆదర్శభావ లక్షణాల ఆనవాళ్లు అంతరించి పోతుంటే...
అవినీతి... ఉన్మాదం... ఉగ్రవాదపు పోకడల
ఊడలు పాకుతూ... ఉసురులు పోసుకుని... ఊపిరిలు హరిస్తుంటే...
విజ్ఞత... విలువలు... విధేయతలను జనం విస్మరిస్తుంటే...
మానవీయ సంబంధాలు మరుగున పడిపోతుంటే...
మమతానురాగాలు మసకబారి పోతుంటే...
ఘన సంస్కృతిని నేడు గెద్దల పాలు చేస్తుంటే...
ప్రగతీ ఉంది... దిగజారుడుతనం పెరిగింది
ఉపేక్షిస్తే... మన ఔనత్యాన్ని కోల్పోతాం
జాగృతమై మనం... సంస్కరించే దిశగా సాగుదాం...

...రచయిత
కె.వి.ఎస్. నరసింహం


## పంచాంగం

| మాసం : సప్తమి రా. 3.16 రోహిణి మ. 1.35 వ.ఉ. 6.23వరకు వ.రా. 7.41ల 9.25 | ఆదివారం 20-03-2021 |
|---|---|

**మేషం** : ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిధునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగి కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. చేపట్టిన పనులు అర్థాంతరంగా ముగించాల్సి వస్తుంది. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **తుల** : కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలంకరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. **మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నాలలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చుకోకండి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు. **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. ఆరోగ్యం విషయంలో అధికమైన జాగ్రత్త అవసరం. అవివాహితులకు శుభదాయకమైన వార్తలు తెలుస్తాయి. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

# పవిత్ర లింగాలు... పంచారామాలు..!

## సంకీర్తన




శివకేశవులకి భేదం లేదు. శివుడే విష్ణువు, విష్ణువే శివుడు. శివుడు ఎక్కడ ఉంటాడో విష్ణువు అక్కడే ఉంటాడు. విష్ణువు ఉన్నచోటే శివుడూ కొలువవుతాడు. శివకేశవుల్లోని ఆ ఏకత్వాన్ని తెలిపే పవిత్ర క్షేత్రాలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన పంచారామాలు...

'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుర్విష్ణోశ్చ హృదయం శివః'... అంటే, శివుని రూపమే విష్ణువు. విష్ణువు రూపమే శివుడు. శివుడి గుండెల్లో కొలువైనది విష్ణువే. విష్ణువు హృదయమే శివుడి ఆవాసం... అన్న అర్థాన్ని చాటే ఈ శ్లోకం యజుర్వేదంలోనిది. పంచారామాలుగా మనం పిలిచే ఆ ఐదు క్షేత్రాల్లోనూ కొలువున్నది శివుడే. క్షేత్రపాలకుడు విష్ణువు. పైగా ఆ శివలింగాలన్నీ ఒకే లింగం నుంచి ఉద్భవించినవే. తారకాసురుడు పరమశివభక్తుడు. తపస్సు చేసి శివుడి ప్రాణలింగాన్ని వరంగా పొందిన గర్వంతో దేవలోకంపైకి దండెత్తి, ఇంద్రుణ్ణి ఓడిస్తాడు. దాంతో దేవతలంతా తారకాసురుణ్ణి సంహరించమని ఆ శ్రీమహావిష్ణువుని కోరగా, ఆ శ్రీహరి 'తారకుడు శివభక్తుడు. శివుడి ప్రాణలింగాన్ని పొందినవాడు. నేను వధించలేను. శివుణ్నే ఆశ్రయించండి' అని చెప్పాడు. అప్పుడు దేవతలు శివుణ్ణి శరణు కోరగా 'నా ప్రియభక్తుడైన తారకుణ్ణి నేను చంపలేను. మిమ్మల్నీ కాదనలేను. కుమారస్వామి వధిస్తాడు' అని చెబుతాడు. అంతట ఆ షణ్ముకుడు దేవసేనకు సారథ్యం వహించి తారకుడితో యుద్ధం చేశాడు. శక్తి ఆయుధంతో ఎన్నిసార్లు ఆ అసురుడి శరీరాన్ని ముక్కలుగా చేసినా మళ్లీ అతుక్కుపోతున్నాయి. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న కుమారస్వామికి శివుడు ప్రత్యక్షమై, 'కుమారా ఆందోళన చెందకు. తారకుడి కంఠంలో నా ప్రాణలింగం ఉన్నంతవరకూ అతను చనిపోడు. దాన్ని ముక్కలుచేయాలి' అని చెబుతాడు. అప్పుడు కుమారస్వామి ఆగ్నేయాస్త్రంతో ఆ లింగాన్ని ఐదు ముక్కలు చేయగా అవి కృష్ణా, గోదావరీ తీరాల్లో పడ్డాయి. ఓంకార నాదంతో అవి మళ్లీ ఏకమవబోతుండగా విష్ణుమూర్తి ఆదేశం మేరకు పడ్డ చోటే ఆ లింగ శకలాలను దేవతలు వెంటనే ప్రతిష్ఠించి ఆలయాలు నిర్మించారన్నది పౌరాణిక కథనం. అవే ద్రాక్షారామం, అమరారామం, క్షీరారామం, సోమారామం, కుమారారామాలు.

క్షీరారామం! క్షీర రామలింగేశ్వర స్వామిగా పూజలందుకుంటోన్న ఈ క్షేత్రం పశ్చిమగోదావరిజిల్లాలోని పాలకొల్లులో ఉంది. పంచారామాల్లోని మిగిలిన నాలుగు క్షేత్రాల్లో లింగశకలాలను దేవతలు ఒకేసారి ప్రతిష్ఠించగా, క్షీరారామంలో మాత్రం త్రేతాయుగంలో రాముడు ప్రతిష్ఠించాడట. ఇక్కడి శివలింగం రెండున్నర అడుగుల ఎత్తులో తెల్లగా ఉంటుంది. అందుకే దీనికా పేరు. ఉత్తరాయణ, దక్షిణాయన ప్రారంభంలో ఉదయంవేళలో సూర్యకిరణాలు గోపురం రెండో అంతస్తు నుంచి లింగంమీద పడతాయి. గర్భగుడిలోని మూలవిరాట్టును నలువైపులా ఉన్న కిటికీలనుంచి చూడవచ్చు. తొమ్మిదో శతాబ్దంనాటి చాళుక్యులే ఈ ఆలయాన్నీ కట్టించినట్లు చెబుతారు. 120 అడుగుల ఎత్తులో తొమ్మిది అంతస్తుల్లో నిర్మించిన గోపురం ఈ ఆలయ ప్రత్యేకత. ఆలయ క్షేత్రపాలకుడు జనార్థనుడు. ఇక్కడ ఒక్కరోజు ఉంటే ఏడాదిపాటు కాశీలో ఉన్న పుణ్యం దక్కుతుందట. సూర్యభగవానుడు, సప్తమాతృక, పార్వతీదేవి, బ్రహ్మ, సరస్వతి, కనకదుర్గ, కాలభైరవ, నటరాజు, దత్తాత్రేయ... ఇలా పలు దేవతలూ కొలువయ్యారిక్కడ. ఏలూరుకి సుమారు 110 కి.మీ.దూరంలో ఉందీ ఆలయం.

...సశేషం



క్షీరారామం

## మహారాష్ట్ర నుంచి క్షేమంగా చేరుకున్న విద్యార్థులు



కొయ్యూరు : పనుల కోసం మహారాష్ట్ర వెళ్లిన విద్యార్థులను ఉపాధ్యాయులు క్షేమంగా తీసుకువచ్చారు. కొయ్యూరు బాలుర పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులను గుర్తుతెలియని వ్యక్తులు సెల్ ఫోన్, డబ్బులను ఎరగా వేసి మహారాష్ట్ర దగ్గరలో గల సోలాపూర్ పనికి తీసుకుని వెళ్లారు. పిల్లలు కనిపించక పోవడంతో డిప్యూటీ వార్డెన్ ఇళ్లకు వెళ్లి పిల్లల కోసం ఆరా తీశారు. పిల్లల తల్లిదండ్రులు తమ ఇంటికి రాలేదని తెలపడంతో వెంటనే సమాచారం కొయ్యూరు పోలీసులకు అందించారు. తోటి స్నేహితుల వద్ద నుంచి పనికి వెళ్లారని తెలుసుకొని సోలాపూర్ వెళ్లి విద్యార్థులను క్షేమంగా తీసుకువచ్చి పోలీసుల సమక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థులను ఎవరు తీసుకువెళ్లారనే విషయమై కొయ్యూరు సీఐ వెంకటరమణ, ఎస్సై నాగేంద్రలు వివరాలు సేకరిస్తున్నారు. ఎట్టకేలకు విద్యార్థులు క్షేమంగా రావడంతో తోటి ఉపాధ్యాయులు ఊపిరిపీల్చుకున్నారు. వీరిని వెంటనే రాజేంద్రపాలెంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి కరోనా పరీక్షలు చేయించారు.

కరోనా పరీక్షల్లో నెగిటివ్ రిపోర్ట్ వచ్చిందన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులను ఎవరు తీసుకెళ్లారనే కోణాల్లో వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంప ఎస్సై సన్నిబాబు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న ఇంటింటికి రేషన్ పథకం



గొలుగొండ : వైయస్సార్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటికి రేషన్ పథకం ప్రజలను ఎంతగానో ఇబ్బందులకు గురి చేస్తుంది. గురువారం మండలంలో జమ్మాదేవిపేట గ్రామానికి చెందిన కొంత మంది యువకులు, మహిళలు తమ బియ్య ం వ్యాన్ ఎప్పుడు వస్తుందో తెలియని ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది.

అంతేకాకుండా గ్రామంలో రాకుండా గ్రామ సమీపంలోని గ్రామస్తులు అందని రమ్మని అక్కడ ఇస్తున్నట్లు గ్రామస్తులు విలేక్ల వద్ద వాపోయారు.

ఈ విషయమై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ఆ గ్రామస్తులు కోరారు

## ఎన్నికల ఖర్చుల వివారాలు సమర్పించాలి



అచ్యుతాపురం : సర్పంచ్ ఎన్నికలలో పోటీచేసిన సర్పంచ్ , వార్డు మెంబర్ల అభ్యర్థులు గెలిచిన , ఓటమి చెందిన ఎన్నికల వ్యయముల (ఖర్చుల) వివారాలు సిద్ధం చేసి ఈ నెల 22 వ తేదీలోపు తెలియచేయాలని ఎన్నికల వ్యయ పరిశీలికులు బొట్టా నాగేశ్వరరావు అన్నారు . శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో పోటీచేసిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు ప్రొఫార్మా 1 , 2 , 3 , 4 లలో అభ్యర్ధిచే ధ్రువీకరించి సమర్పించాలన్నారు

## శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కు మొక్కులు తీర్చుకున్న డాక్టర్ పివి రమణ మూర్తి, డాక్టర్ కళావతి

### ... అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నీళ్ల బిందెలతో అభిషేకం









అల్లిపురం : గ్రేటర్ విశాఖ 34 వ వార్డు అల్లిపురం, కెప్టెన్ రామారావు జంక్షన్, అచ్చయ్య పేటలో కొలువై ఉన్న శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ 21వ జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి పలు విశేష పూజలు నిర్వహించారు. 34వ వార్డ్ కార్పొరేటర్ పద్మావతి ఆహ్వానం మేరకు కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, డాక్టర్ పైడి కళావతి కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ కళావతి, వార్డ్ కార్పొరేటర్ పద్మావతి స్థానిక మహిళలతో కలసి నీళ్ల బిందెలు మోసుకుంటూ ఆ ప్రాంతంలో ప్రదక్షిణాలు చేస్తూ అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం వార్డ్ కార్పొరేటర్ పద్మావతి, డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి దంపతులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ అల్లిపురం ప్రాంతంలో గ్రామ దేవత అయిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 34 వ వార్డు కార్పొరేటర్ గా ఎన్నికైన పద్మావతి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మ వారి ఆశీస్సులతో వార్డు ప్రజలకు మరింత సేవ చేయాలని, నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ పివి రమణమూర్తి కోరారు. అనంతరం డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి డాక్టర్ కళావతి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భారత్, వార్డ్ నాయకుడు రమణ, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అమ్మవారి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో టైలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- గుడివాడలో స్థలం మంజూరుకు కృషి
- ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోండి
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని




గుడివాడ : రాష్ట్రంలో చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న టైలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు . శనివారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని గుడివాడ టైలర్స్ వర్కర్స వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రసూల్ బేగ్ , అధ్యక్షుడు లంకపల్లి లాజర్ , ఉపాధ్యక్షుడు చలపాక సత్యనారాయణ , కార్యదర్శి ఎండీ చానా బాషా , సంయుక్త కార్యదర్శి పడాలి నరసింహారావు , ట్రెజరర్ మొమ్మిలేటి మంగరాజు , వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్మకూరి సాంబశివరావు , వర్కింగ్ సెక్రటరీ చొప్పల జోషి , కార్యవర్గ సభ్యులు షేక్ రిజ్వాన్ , ఎం వెంకటేశ్వరరావు , మహిళా గౌరవాధ్యక్షురాలు చలసాని ఉమారాణి , మహిళా ఉపాధ్యక్షురాలు అగనపర్తి నాగ అన్నపూర్ణ , పిన్నమనేని కవిత తదితరులు కలిశారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు లంకపల్లి లాజర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా టైలరింగ్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నామని , ఈ వృత్తిలో అనేక కష్టాలను ఎదుర్కొంటూ వస్తున్నామన్నారు . దీనికి విపరీతంగా పెరిగిన రెడీమేడ్ దుస్తుల విక్రయాలే కారణమన్నారు . ఎప్పటి నుండో చేనేత కార్మికుల మాదిరిగా టైలర్లకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా అర్హులైన టైలర్లకు గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని కోరుతూ వస్తున్నామన్నారు . దీని ద్వారా 50 ఏళ్ళకు పెన్షన్ , ఆర్థిక భృతి వంటి సౌకర్యాలను కూడా కల్పించాలని కోరారు . టైలర్ షాపులకు ఏటా రూ .10 వేలు చొప్పున ఆర్థిక భృతిని అందిస్తున్నారని , షాపుల అద్దెలు కట్టలేక ఇళ్ళ దగ్గరే దుస్తులను కుట్టే టైలర్లు , చేతిపని వారిలో కొంత మందికి మాత్రమే ఆర్థిక భృతిని అందించారని , మిగతా అర్హులకు కూడా ఆర్థిక భృతిని అందించాలని కోరారు . అసోసియేషన్ 1974 లో ప్రారంభమై నేటికి సభ్యులందరి సహకారంతో కొనసాగుతోందన్నారు . పేద టైలర్లను అసోసియేషన్ ద్వారా ఆదుకుంటున్నామన్నారు . అయితే ఇప్పటి వరకు అసోసియేషన్ ఎటువంటి కార్యాలయం లేదని , స్థలాన్ని మంజూరు చేయించాలని కోరారు . అర్హులందరికీ ఇళ్ళస్థలాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు . అనంతరం మంత్రితి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడలో టైలర్స్ అసోసియేషన్‌కు స్థలాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు . సభ్యులంతా ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు . టైలర్స్ ఫెడరేషన్ ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు . అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తామన్నారు . స్థలం లేని వారు సంబంధిత వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని , దీన్ని విచారించి అర్హత ఉంటే 90 రోజుల్లో ఇంటి పట్టాను మంజూరు చేస్తామని మంత్రి కొడాలి నాని తెలిపారు .

## 10న జాతీయ లోక్ అదాలత్

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ



శ్రీకాకుళం : జిల్లాలో వచ్చే నెల 10వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమ నిర్వహణపై శనివారం ఆయన ఛాంబరులో మాట్లాడారు. ఏప్రిల్ 10న జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని, ఆ రోజున రాజీచేసుకోదగిన కేసులను పరిష్కరించుకోవాలని కక్షిదారులకు ప్రధాన న్యాయమూర్తి పిలుపునిచ్చారు. ఇందులో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, నెగోషియబుల్ ఇనిస్ట్రిమెంటు కేసులు, మోటారు వాహనాల కేసులు , చెక్ బౌన్స్ కేసులు వంటివి పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రతీ కోర్డులలో బెంచులను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 20వేలు కేసులు పెండింగులో ఉన్నాయని, వాటిలో రాజీపడ్డదగిన కేసులు 10వేల వరకు ఉన్నాయని అన్నారు. కావున కక్షిదారులు రాజీకి సిద్ధంగా ఉన్న కేసులన్నింటినీ రానున్న 10వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. భౌతికంగా గాని, ఆన్ లైన్ ద్వారా గాని తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చుని, తద్వారా 10న జరిగే లోక్ అదాలత్ ద్వారా తగిన పరిష్కారం , పరిహారం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.జయలక్ష్మీ, ఇతర న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

### సర్పంచ్ కూండ్రపు వి కె వెంకునాయుడు

అచ్యుతాపురం : విద్యతో పాటు క్రీడలలో కూడ రాణించాలని అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమల కుమారి వెంకునాయుడు అన్నారు . 75 ఏళ్ల స్వాతంత్ర్య స్మారకచిహ్నం పుష్కరించుకొని కేంద్ర ప్రభుత్వం - నెహ్రు యువకేంద్రం చేపట్టిన ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రశాంతి విద్యాసంస్థల క్రీడమైదానంలో శనివారం బ్లాక్ లెవిల్ క్రీడాపోటీలను సర్పంచ్ వి కె వెంకునాయుడు ప్రారంభించారు . ఈ పోటీలలో మహిళ , పురుషుల విభాగంలో జరిగే పలు క్రీడలలో 30 టీంలు పాల్గొనట్లు కోచ్ లు మణికంఠ , అశ్విని , తులసి తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రశాంతి విద్యాసంస్థల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్ , వివిద కళాశాలల కోచ్ లు తదితరులు ఉన్నా రు .



# సామాజిక సమతూకం-అసమానతలకు పరిష్కారం





సమ్మిళిత ప్రగతికి బాటలు వేస్తోంది. సమాజంలో అసమానతలను రూపుమాపే దిశగా ప్రయత్నిస్తోంది. పాలక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రేస్ నేడు రాష్ట్రంలో అవలంభిస్తున్న సూత్రమిది. సామాజిక వర్గాల వారీగా పదవులను సమానంగా అందించడంతో, సమ వికాసం, ప్రగతి సాకారం అవుతాయని విశ్వశిస్తోంది. ఈ దిశగా పురపాలక ఎన్నికల్లో పదవుల పంపిణీ జరిపిందినేది తేటతెల్లమవుతోంది.


రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక,మున్సిపాలటి ఎన్నికల ఫలితాలు పాలక పక్షానికి భారీ విజయాన్ని అందించాయి. 75 పురపాలికల్లో 74, ఓటింగ్ జరిగిన 11 మున్సిపాలిటీలలో 11 వైసీపీ కైవసం చేసుకోవడం విశేషం. రాష్ట్ర ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వంపై ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డిపైన ఉన్న అపార నమ్మకానికి ఇవి నిదర్శనంగా నిలచాయి. ముఖ్యమంత్రి స్వయంగా ఎన్నికల ప్రచార బరిలో దిగకుండా, ఎటువంటి పిలుపు ఇవ్వకుండానే కైవసం చేసుకోవడం మరో విశేషం. తాను చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు జరుగుతున్న మేలుపై ముఖ్యమంత్రికి ఉన్న నమ్మకమే దీనికి కారణంగా మనం భావించవచ్చు.

మున్సిపాలిటీ, పురపాలికలలో కార్పొరేటర్లు, కౌన్సెలర్ అభ్యర్థుల ఎంపికలోనూ సామాజిక వర్గాల వారీగా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, మహిళలకు భారీగా కేటాయింపులు జరిపింది. అందూ ఊహించిన దానికంటే అదనంగా 50 శాతానికి మంది మహిళలకు టికెట్లు కేటాయించి, మహిళా సాధికారతకు తాము పాటుపడుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా చూపింది. అధికారం అందించి అదలం ఎక్కిస్తేనే మహిళా సాధికారత కార్యరూపంలో చూపడం సాధ్యపడుతుందన్ని చెప్పకనే చెప్పింది. పోటీ చేసిన వారికి గెలిపించుకునే బాధ్యతలను సైతం వైసీపీ పెద్దలు, మంత్రలు, ఇంచార్జిలు తమ భుజాన వేసుకున్నారు. ఎన్నికల ప్రచారం విస్తృతంగా పాల్గొంటూ, గత ఏడాదిన్నర కాలంలో జరిపిన సంక్షేమం, ప్రజలకు జరిగిన మేలును వివరిస్తూ ముందుకు సాగారు. తమప్రభుత్వానికి ప్రజల సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధిని వివరించే ప్రయత్నంలో సఫలీకృతమయ్యింది.

మున్సిపాలిటీ, పురపాలికల్లో విజయం సాధించడం కంటే మేయర్లు, చైర్ పర్సన్ల ఎంపిక చేయడంపై మరింత తీవ్ర కసరత్తు చేసింది. తాడిత, పీడిన వార్గలకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో చూపారు. పదవుల పంపకంలో సామాజిక వర్గాల వారీగా ప్రాధాన్యత కల్పిస్తూ సామాజిక సమతూకం పాటించారు. సామాజిక న్యాయానికి, మహిళా సాధికారితకు పెద్దపీట వేసారనే విషయం సుస్పష్టం అయింది. ఒక్కసారి గణాంకాలను పరిశీలిస్తే ప్రభుత్వం చేసిన కసరత్తు మనకర్ధమవుతుంది. పరిపాలనా రాజధానిగా నిలుస్తున్న విశాఖకు మేయర్‌గా గొలగాని వెంకట హరి కుమారి, విజయవాడ మేయర్‌గా రాయన భాగ్యలక్ష్మి, తిరుపతి మేయర్‌గా డాక్టర్ బి.ఆర్ శిరీషలను నియమించడం చారిత్రాత్మకం. మూడు ప్రధాన నగరాలో ముగ్గరు మహిళలను మేయర్లుగా నియమించడం, 11 మున్సిపాలిటీలలో కేవలం ఒక్క ఓసీ(గుంటూరు), మిగిలిన 10 మున్సిపాలిటీలు బీసీ, ఎస్సీ, మహిళలకు అవకాశం ఇవ్వడం ముఖ్యమంత్రి దార్శినికతకు, అట్టడుగు వర్గాలు, మహిళల అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి కేవలం మచ్చుతునకలు మాత్రమే. మెత్తం 11 మున్సిపాలిటీలలో 7 మున్సిపాలిటీలకు మేయర్లుగా మహిళలనే ఎంపిక చేయడం రాష్ట్రంలో మహిళా సాధికారతకు అద్దంపడుతున్నాయి.

పదవుల్లో 78 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించడంతో పాటు అత్యధికగా మహిళలకు 60.46 శాతం పదవులను కేటాయించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి తాను చెప్పిన దానికంటే అధికంగా అక్కచెల్లెకు పదువలను ఇస్తూ తన మంచి మనసును చాటుకున్నారు.

దశాబ్ధాలుగా రాజకీయ రంగంలో, పదవుల్లో కేవలం కొన్ని సామాజిక వర్గాలే పదవులను పంచు కుంటున్నాయి. అట్టడుగు వర్గాలకు ప్రగతి ఫలాల కోసం ఎదురుచూస్తూ ఉండాల్సిన అవసరం, అగత్యం ఏర్పడుతోంది. దీనికి చరమగీతం పాడుతూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ముందడుగు వేసింది. అట్టడుగు, అణగారిక వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములుగా చేస్తోంది. సాధారణ వ్యక్తులను మేయర్లుగా, పురపాలక సంఘాల చైర్మన్‌లుగా ఎంపిక చేసింది. తద్వారా ఆయా వర్గాలు అభివృద్ధికి అడుగులు వేసే తోడ్పాటను ప్రభుత్వం అందించింది. సామాజిక సమతూకం పాటిస్తూ, నవ శకానికి నాంది పలికింది. అసమానతల రహిత సమాజ స్థాపనకు ఇది తొలి అడుగుగా నిలవాలని ఆశిద్ధాం, ఇంతటి మహెూన్నత నిర్ణయాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డిని మనసారా అభినందిద్దాం.



**- వేదుల నరసింహం**
**ఎడిటోరియల్ అసిస్టెంట్,**
**జర్నలిజం విభాగం, ఏయూ, 9493888373**

## జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు కమాండర్, ఇద్దరి మిలీషియా సభ్యులు




కంచరపలెం : నిషేధిత సిపిఐ (ఎంఎల్) మావోయిస్టు పార్టీకి చెందిన ఒక దళ కమాండర్, ఇద్దరు మిలీషియా సభ్యులు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ముందు లొంగి పోయారు. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయిన వారిని విలేకరుల ముందు హాజరు పరచి ఎస్పీ కృష్ణారావు వివరాలను తెలిపారు. జిల్లాలోని పెదబయలు మండలం, జూమాడ గ్రామానికి చెందిన పంగి జగ్గారావు(31) అలియాస్ శ్రీను, 2006లో మావోయిస్టుల బాలల సంఘంలో చేరి, 2008లో సుధీర్, అశోక్ ల ప్రోత్సాహంతో మావోయిస్టు పార్టీ సభ్యుడిగా ఎదిగాడు. మావోయిస్టు పార్టీ పెదబయలు దళంలో కీలక సభ్యుడిగా పని చేస్తూ, ఆంధ్ర ఒడిశా సరిహద్దు లో తిరుగుతూ, మావోయిస్టులను పోలీసుల నుండి తప్పించి సురక్షిత ప్రాంతాలకు తీసుకు వెళ్లడంలో శ్రీను ప్రధాన పాత్ర పోషించేవాడు. ఇటీవల జిల్లాలో చింతలవీధి వద్ద జరిగిన మందు పాత్రల పేలుడు సంఘటనలో ఇద్దరి గిరిజనుల చనిపోయారని, ఇందులో శ్రీను పాల్గొన్నట్టు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన మిలీషియా సభ్యులలో విశాఖ జిల్లా పెదబయలు మండలం,ఇంజారి పంచాయతీ, జుమాదం గ్రామానికి చెందిన పాంగి ముగిరి(28) అలియాస్ కోసామా మావోయిస్టు పార్టీ బాలల విభాగములో పనిచేశారు. తర్వాత

2008 నుండి 2012 వరకు మావోయిస్ట్ మిలిషియా సభ్యునిగా కొనసాగి, 2013 నుండి 2014 వరకు మావోయిస్ట్ పార్టీ జన నాట్యమండలిలో పని చేసి మిలిషియా కమాండర్‌గా 2014 నుండి ఇప్పటి వరకు పని చేశారు.

లొంగిపోయిన మరో మిలిషియా సభ్యులు వంతాల నారాయణ(25) అలియాస్ సిద్ధు పైన లొంగిపోయిన వారి స్వగ్రామమే కావడం విశేషం. పాంగి శ్రీను, సుధీర్ల ప్రోత్సాహంతో 2017 నుండి ఇప్పటి వరకు పెదబయలు ప్రాంతంలోని మిలిషియా సభ్యుడుగా ఎదిగాడు. లొంగిపోయిన వీరంతా మావోయిస్టులు చేపట్టిన మందుపాతర పేల్చిన సంఘటనల్లో, అమర్చిన సంఘటనలో, ఎదురుకాల్పుల్లో ప్రజాకోర్టులో పాల్గొన్నట్టు ఎస్పి కృష్ణారావు తెలిపారు.

మావోయిస్ట్ భావాల అయిష్టత, నిద్ర లేమి, తదితర కారణాల వల్ల వీరు లొంగిపోయినట్టు ఆయన వెల్లడించారు.

మావోయిస్టు పార్టీతో కలిసి వెళ్లేటప్పుడు పోలీసు ఇన్ఫార్మర్ల పేరిట అమాయక గిరిజన ప్రజలను విచక్షణారహితంగా హతమార్చడాన్ని వారు వ్యతిరేకించినట్లు తెలిపారు. మరోపక్క పోలీస్ భద్రతా దళాల పోరాటాన్ని కొనసాగించడం వలన, విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేయడంవల్ల

పోలీసుల,ప్రభుత్వం ముందు లొంగిపోవటం మంచిదని భావించి స్వచ్ఛం దంగా లొంగిపోయినట్టు తెలిపారు.

## వెంకన్నపాలెం లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి యాదవ సోదరులు పాలాభిషేకం



చోడవరం: - మండలంలోని వెంకన్నపాలెం జంక్షన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి స్థానిక యాదవ సోదరులు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. విశాఖ మేయర్ పీఠాన్ని యాదవ కులానికి చెందిన మహిళ గొలగాని వెంకట హరి కుమారి యాదవ్ కి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ సర్పంచ్ మొల్లి సోమినాయుడు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శరగడం సిమ్మి నాయుడు, ఎంపీటీసీ అభ్యర్థి నంబరు శ్రీనివాస్ యాదవ్, సన్నీ యాదవ్, పాత పల్లి రాము యాదవ్, అర్జున్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మొల్లి ప్రసాద్.

## సిఎం జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



భీమునిపట్నం: తగరపువలస జంక్షన్ లో ఒక టవ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునాయుడు మాట్లాడుతూ విశాఖ నగరం మేయర్ సీట్ మహిళకు గొల గాని హరి వెంకట ప్రసన్నకుమారి కి ఇవ్వడం ఎంతో హర్షించదగ్గ విషయం అని ముఖ్యమంత్రి జగనన్న కు రాష్ట్ర ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారనీ. కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునా యుడు అన్నారు. ఈ సంతోషం లో వై.ఎస్.ఆర్.విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ముఖ్యమంత్రి జగనన్నకు,మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ కి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గపల్లి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఉప్పాడ నాగేశ్వరరావు, జి.వి.రమణ,జీరు సుజాత,పందిరి విజయ్,అక్కరమాని చినబాబు, కొప్పల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అలాగే భీమిలి 3వ వార్డ్ వై.యస్.ఆర్.సి.పి నాయకులు డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపిల్లి. కొండబాబు, కొండ్రురామసూరప్పడు రాంభుక్త ప్రభాకర్ నాయుడు, వాసుపిల్లి.ఎల్లాజీ రావు (రంగ),ఎం.లక్ష్మణ్ రావు,పాసి స్వర్ణలత, ఎర్నిటి.అచ్చిబాబు,బోనీ సంజీవ రావు

కరోతునాగేంద్ర,అప్పికొండ అప్పలనా యుడు, సిహెచ్. గౌరి నాయుడు, ఎ.సూర్య ప్రకాష్ రావు,వై. హరి,రమణమ్మ, కె. నరేంద్ర కుమార్,ఎం.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జుత్తాడ పట్టాల అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా పీలా వెంకట గణేష్



చోడవరం: - మండలంలోని జుత్తాడ గ్రామ ప్రజల ఆరాధ్య దేవత పట్టాల అమ్మవారి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా పీలా వెంకట గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ పెద్దలు, వివిధ ఆలయాల సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో ఆలయ నూతన కమిటీని గురువారం ఎంపిక చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గా పీలా వెంకట గణేష్, వైస్ చైర్మన్ గా టెక్కలి ఎర్రి నాయుడు, సూరి శెట్టి బాలాజీ సెక్రెటరీగా ఎన్నుకో గా, సభ్యులుగా దొడ్డి రామారావు , పిట్ట చిన్న అప్పారావు, రాపేటి గోపి, కాళ్ల రాము, దొడ్డి నాయుడు, మల్ల వెంకట అప్పారావు, దిమిలి పెంటారావు ఎన్నుకున్నట్లు గణేష్ తెలిపారు.

## నార్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ గ్రూప్ లో స్వతంత్ర్య డేకం రెసిడెన్షియల్ స్కూల్స్ చేరడం హర్షం

భీమునిపట్నం : ప్రపంచంలో నే ప్రముఖ ప్రీమియం ఇంటర్నేషనల్ స్కూల్స్ సంస్థ అయిన నార్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ గ్రూప్ లో ఈ నెల 31న యు కె లో ఉన్న స్వతంత్ర్య డేకం రెసిడెన్షియల్ స్కూల్స్ చేరనున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందని ఓక్రిడ్జ్ పాఠశాల డైరెక్టర్ అమిత్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.యుకె లో ఆక్స్ పర్డ్ లో గుర్తింపు పొందిన ఆక్స్ పర్డ్ ఇంటర్నేషనల్ కాలేజీ డి ఓవర్ గ్రూప్స్,ఆక్స్ పర్డ్స్ క్స్ ఫారం కాలేజీ గ్రూఫ్ లను ప్రపంచ గుర్తింపు పొందిన విద్యాసంస్థల లో ఒకటైన నోర్డ్ ఆంగ్లియా సొంతం చేసుకున్నట్లు అధికారకంగా ప్రకటించారనీ అన్నారు. ఈ ప్రకటన ద్వారా 30 దేశాలలో నోర్డ్ ఆంగ్లియా విద్యా సంస్థల సంఖ్య 73కు చేరుకుందనీ తెలిపారు. భారతదేశంలో 4ప్రధాన నగరాలైన హైదరాబాద్, బెంగుళూరు, విశాఖ పట్టణం,మొహలి లో విస్తరించి ఉన్న ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ నార్త్ ఆంగ్లియా ఆధ్వర్యంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యార్థులు భవితకు మార్గం చూపిందనీ తెలిపారు. ఆక్స్ పర్డ్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ జోనాధన్ మాట్లాడుతూ నార్త్ ఆంగ్లియా విద్యాసంస్థలో భాగమయినందుకు సంతోషంగా ఉందని అన్నారు. నార్త్ ఆంగ్లియా విద్యా సంస్థ ల మేనేజింగ్ డైరెక్టర్ బ్రియాన్ కుక్లిన్ మాట్లాడుతూ భారతదేశం లో మంచి ఫలితాలు సాధిస్తున్న ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నార్త్ ఆంగ్లియా విద్యాసంస్థ ద్వారా అనేక దేశాలలో విద్యార్థులు కు చక్కని విద్య అందించడానికి కృషి చేస్తుందని,ఎన్నో విశిష్ట మైన ఫలితాలకు నార్త్ ఆంగ్లియా పునాది కావాలనీ ఆకాక్షిస్తున్నట్లు అన్నారు.

## జీ వి ఎం సి మూడవ వార్డ్ లో టిడిపి విజయోత్సవ ర్యాలీ



భీమునిపట్నం: భీమిలి జోన్ 3వ వార్డు టిడిపి తరుపు న కార్పొరేటర్ గా పోటీచేసి అఖండ విజయం సాధించిన గంటా. అప్పలకొండ నూకరాజు ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 3గం. లకు భీమిలి ప్రజల ఇలవేల్పు, ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నుండి గంటస్థంభం, మెయిన్ రోడ్డు మీదుగా చిన్న బజార్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

అక్కడ ఉన్న ఎన్ టీ ఆర్ విగ్రహానికి కార్పొరేటర్ గంటా. అప్పలకొండ నూకరాజు పూలమాల వేశారు. అనంతరం డివిజన్ టిడిపి అధ్యక్షుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ 3వ వార్డు కార్పొరేటర్ గా అప్పలకొండను అఖండ మెజారిటీ తో గెలిపించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీలు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. 3వ వార్డు ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అంతేకాకుండా టీడీపీ పార్టీ కి నేను చేసిన సేవలు వలే 3వ వార్డు కార్పోరేటర్ గా విజయం సాధించిన అప్పలకొండ కూడా ప్రజలతో మమేకమై పనిచేస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చురకల రమణ కాసరపు నాగరాజు ,పి యోగి, మారోజు సంజీవ్ , కాసరపు ఎల్లాజీ ,కొక్కిరి అప్పన్న , వంశీ, శివ , తదితరులు పాల్గొన్నారు.

## సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు సహకరించాలి

అచ్యుతాపురం : లైట్ హౌస్ ప్రహరీ బయట స్థలంలో సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు , రోడ్లు , ప్లాంటేషన్ చేయుటకు సహకరించి అనుమతి ఇవ్వాలని పూడిమడక శివారు జాలరిపాలెం గ్రామ నాయకులు , ప్రజలు లైట్ హౌస్ అధికారులను కొరారు . శనివారం వారు పూడిమడక లైట్ హౌస్ వద్ద లైట్ హౌస్ అధికారులను కలిసి గ్రామ పరిస్థితిని , ప్రజల స్థితిగతులను పరిశీలించి ప్రహరీ బయట స్థలంలో సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు , బీచ్ కు రోడ్లు , ప్లాంటేషన్ చేయుటకు సహకరించి అనుమతి ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ , వైసిపి నాయకులు పోలవరపు పారునాయుడు , ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మీరవి , సూరాడ ధనరాజు , ఉమ్మిడి గంగయ్య , చోడిపల్లి పెంటయ్య , దూడ మసేను , వార్డు మెంబర్లు , గ్రామ పెద్దలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

భీమునిపట్నం: జివిఎంసి 2వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ గా గెలుపొందిన గాడు చిన్ని కుమారి లక్ష్మి శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహానికి మాస్కు తీసి పాలాభిషేకం చేసి పూలమాలలతో సత్కరించారు అనంతరం సబ్బివాణికల్లాలు . ఈఎస్ఐ . ఈసేవ . మెయిన్ రోడ్ సత్యనారాయణ కొండ పైన సంతవీది గొల్లవీది పర్యటించి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుఖవంతమైన నిద్రతో ఆరోగ్యం



నిద్ర సుఖమెరగదు. ఎక్కడ పడుకుంటే ఏం అనుకునే వాళ్ళ సంఖ్యం ఎక్కువే కానీ ఎలా పడితే అలా పడుకుంటే ఉన్న నిద్ర కాస్త ఎగిరిపోతుంది. పరిసరాలను మైమరచి కునుకు తీయాలంటే మెత్తని పరుపు ఉండాల్సిందే. ఆదమరచి నిదురపోవడంలో ఉండే ఆనందం అంతా ఇంతా కాదు. పానుపు మెత్తగా ఉండే సౌకర్యంగా ఉంటే ఇక మీ ఇంట్లో టీవీ చుట్టూ ఎవరూ చేరరు. అంతా మంచంమీదే కబుర్లు చెప్పుకుంటారు.

అంత మహిమ గల పరుపులు ఏమున్నాయనేగా మీ సందేహం! దూది పరుపులు, పీచు పరుపుల స్థానానే ఇప్పుడు మార్కెట్‌లో టెక్నాలజీ పరుపులు సిద్ధమై వూరిస్తున్నాయి. పడుకోగానే మెత్తగా కూరుకుపోయే మెమెరీ ఫోమ్ పరుపులొచ్చాయి. మేఘాలలో తేలిపోతున్న అనుభూతినిచ్చే లాటెక్స్ పరుపులున్నాయి. ఎలా కావాలంటే అలా మనల్ని ఒదిగిపోయేలా చేసే ఎలక్ట్రిక్ పరుపులొచ్చాయి. నిజంగానే గాలిలో తేలేలా చేసే గాలి పరుపులూ ఉన్నాయి.

**మీరు మెచ్చేట్లు..**

మీకు ఎలాకావాలంటే అలా ఒదిగిపోయే పరుపు కావాలంటే మెమొరీ ఫోమ్‌ని ఎంచుకోవాల్సింది. మీ బరువు ఆకారాన్ని బట్టి పరుపు దానంతట అదే అడ్జెస్ట్ అవుతుంది.అంతేకాకుండా ఇది ఉష్ణోగ్రతకు అనుగుణంగా మార్పులు చెందుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద సాఫ్ట్‌గాను తక్కువ ఉష్ణోగ్రత వద్ద గట్టిగాను మారుతూ ఉంటుంది. అంటే మీ బాడీ టెంపరేచర్, మీ శరీరాకృతి, బరువులను బట్టి మీకు సౌకర్యంగా తన రూపును మార్చుకుంటుంది. ఇది నిజంగా ఒక అద్భుత సృష్టి అనే చెప్పాలి. దీనివల్ల చాలా లాభాలు కూడా ఉన్నాయి.ఈ ఫోమ్ బెడ్ మీద ఎంత మంది పడుకున్నా అందరికీ కమ్‌ఫర్ట్‌గా ఉంటుంది. సాధారణంగా భార్యాభర్తలు పడుకున్నపుడు ఇద్దరి బరువూ ఒకేలా ఉండదు కనుక ఇద్దరిలో ఎవరో ఒకరు కదులుతూనే ఉంటారు. ఇది మరొకరికి విసుగ్గా ఉంటుంది. ఈ మెమొరీ బెడ్ పై పడుకుంటే ఈ సమస్యలే ఉండవు. ఎందుకంటే ఎవరి బరువుకు తగ్గట్టు వారి ఆకృతి ఏర్పడిపోతుంది కనుక. చాలా మంది నిద్దర్లో మెడ పట్టేసింది, నడుం పట్టేసిందని అంటుం టారు. కాని ఈ ఫోమ్ మీ మెడ, నడుంనొప్పులను ఇట్టే తీసేస్తుంది.వెన్నుముకకు మంచిది. మొత్తానికి ఇది మీ తలనుండి కాళ్ళ వరుకు ఎంతో సపోర్టింగ్‌గా ఉం టుంది. ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ బెడ్ చాలా ఖరీదేమో అనుకోకండి. సామాన్యులకు కూడా దీని ధర అందుబాటులోనే ఉంది.

**మీ వెంటే**

మూవింగ్ బెడ్‌పైపై పడుకుంటే బంతిలా ఎగురుతారు.దీనిలో స్ప్రింగ్ లు ఉండవు కాని బౌన్స్ అవుతారు. దీనిలో ఎక్కువ పొరలు ఉండడం వలనే ఇది ఇంత మెత్తగా ఉండడానికి కారణం.గదిలోని ఉష్ణోగ్రతను బట్టి దాని తత్వాన్ని మార్చుకుంటుంది.ఇది చాలా తేలికగా ఉండడం వలన ఎక్కడికైనా తీసుకువేళ్ళే అవకాశం ఉంటుంది. నిద్రలేమితో బాధపడుతున్న వారికిది సరైన మందు. డాక్టర్లు కూడా వీటినే వాడమని చెబుతున్నారు. ఏఏమైనా సర్జరీలు చేయించుకున్న వాళ్ళకి చేయించుకునే వాళ్ళకి ఇది చాలా సౌకర్యంగా ఉంటుంది. శరీరంలోని అన్ని భాగాలకు రక్త ప్రసరణ బాగా జరిగేవిధంగా చేస్తుంది. నిద్రలో ఉన్నపుడు శ్వాస తీసుకోవడంలో ఏమైనా సమస్యలున్నా ఈ అడ్జస్టబుల్ బెడ్ వలన ఉపశమనం కలుగుతుంది. **ఎయిర్ బెడ్**

ఒకసారి ఈ బెడ్‌పై పడుకుంటే మరే బెడ్‌పై


పడుకోడానిక ఇష్టపడరు. ఈ బెడ్ మొత్తం ఖరీదైన యాంటీ మైక్రో బయల్ కాటన్‌తో కప్ప బడి ఉంటుంది. దీని అడుగు భాగంలో గ్రిప్‌టైట్ నాన్ స్లిప్ అమర్చి ఉంటుంది. బెడ్‌ని శుభ్రం చేసుకునేటప్పు డు ఈ కవర్‌ను తీసేయొచ్చు. ఇది గాలితో నిండి ఉండేది కనుక గదిలో ఎక్కడ కావాలంటే అక్కడ సులువుగా దీనిని పెట్టుకోవచ్చు. ఈ బెడ్ పై మీరు ఎలా పడుకోవలనుకుంటే అలా మీకు అనుగుణంగా ఉంటుంది. మెడ, నడుము నొప్పులకు ఇక టాటా చెప్పేయొచ్చు.

**సొంతింటి మసాజ్**

దీని పేరు కంట్రోల్ బెడ్. ఇది మీ తల నుండి కాలి వరుకు మీకు ఎన్ని వందల రకాల మలుపులు తిప్పాలనుకుంటే అన్ని రకాల ఆకారాలలో పెట్టుకోవచ్చు.

భారతదేశానికి పప్పుల ఎగుమతి...

# ఆస్ట్రేలియా రైతుల్లో ఆనందం



సిడ్నీ : భారతదేశంలో పప్పుల కొరతను ఆస్ట్రేలియా రైతులు చక్కగా వినియోగించుకుంటున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయడానికి తగిన పప్పులను పండిస్తున్నారు. ఈ ఏడాది టన్ను కంది పప్పు ధర 1,200 ఆస్ట్రేలియన్ డాలర్లను చేరి, వీరికి మరింత ప్రోత్సాహాన్నిచ్చింది. ప్రస్తుతం టన్ను పప్పు ధర 700 ఆస్ర్గేలియన్ డాలర్లకు తగ్గినప్పటికీ దీర్ఘకాలిక సగటు ధర 300 ఆస్ట్రేలియన్ డాలర్ల కన్నా ఎక్కువగానే ఉండటంతో రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారని పల్స్ ఆస్ట్రేలియా సీఈఓ నిక్ గొడ్డర్డ్ చెప్పారు.

భారతదేశంలో వరుసగా కరవుకాటకాలు రావడంతో పప్పుల కొరత తీవ్రంగా ఉందని, ధరలు విపరీతంగా పెరిగాయని, దీనిని మంచి అవకాశంగా మలచుకున్న ఆస్ట్రేలియా రైతులు పంట దిగుబడులను పెంచుతున్నారని పల్స్ ఆస్ట్రేలియా తెలిపింది. గత పంటకాలంలో 2.2 మిలియన్ టన్నుల పప్పులను ఉత్పత్తి చేసిన రైతులు ఈ ఏడాది 4 మిలియన్ టన్నులు దిగుబడి సాధించారని పేర్కొంది. దీంతో ప్రపంచంలో పప్పులను ఎగుమతి చేసే అగ్ర స్థాయి ఐదు దేశాల్లో ఆస్ట్రేలియా ఒకటిగా సుస్థిర స్థానం సంపాదించిందని తెలిపింది.

ఆగ్నేయ ఆస్ట్రేలియాకు చెందిన రైతు ఫిల్ క్రిస్టీ మాట్లాడుతూ ధరలు సాధారణం కన్నా రెట్టింపయ్యాయన్నారు. అందుకే తాను ఈ సీజన్‌లో 20 శాతం అధికంగా కొమ్ము సెనగలను పండిస్తున్నానన్నారు. ఆస్ట్రేలియాలో పండిన కొమ్ము సెనగల్లో మూడింట రెండొంతులు భారతదేశానికి, మిగిలినవాటిలో కొంత భాగం బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లకు ఎగుమతి చేస్తారు. చాలా తక్కువ భాగం మాత్రమే స్థానికంగా వాడుకుంటారు. పల్స్ ఆస్ట్రేలియా అంచనా ప్రకారం ఈ ఏడాది పప్పుల ఎగుమతుల వల్ల రికార్డు స్థాయి ఆదాయం సమకూరుతుంది.2015లో 1.2 బిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల ఆదాయం రాగా, ఈ ఏడాది 2 బిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తోంది.

# బరువు తగ్గించే కొబ్బరినూనె!




కొబ్బరినూనె సాధారణంగా ప్రతి ఇంటిలోను వాడుతూంటారు. కొబ్బరి నుండి తీసే ఈ నూనెలో అనేక ఔషధ మరియు ఆహార ప్రయోజనాలున్నాయి. కొబ్బరినూనెతో అనేక వంటకాలు కూడా చేస్తారు. కొబ్బరి చెట్లు అధికంగా వుండే కేరళ వంటి రాష్ట్రంలో కొబ్బరినూనె వాడకం ఎంతో విరివిగా చేస్తారు. కొబ్బరినూనె దాని రుచికే కాక, బరువును తగ్గించేందుకు కూడా వాడతారు. బరువు తగ్గాలనుకునేవారికి సరైన వంట నూనె కొబ్బరినూనె. మరి కొబ్బరి నూనె బరువును ఎలా తగ్గిస్తుందనే అంశంపై కొన్ని వాస్తవాలు పరిశీలించండి.

**బరువు తగ్గేటందుకు కొబ్బరినూనె వాడకం ..**

1. కొబ్బరి నూనె తేలికగా జీర్ణం అవుతుంది. దానికి కారణం అందులో ఫ్యాటీ యాసిడ్లు తక్కువ కనుక తేలికగా జీర్ణం అయిపోతుంది. శరీరంలో కొవ్వు నిల్వలు ఏర్పడకుండా కూడా వుంటుంది.
2. కొబ్బరినూనెలోని ట్రిగ్లీ సెరైడ్స్ జీవక్రియను పెంచి, ఫ్యాటీ యాసిడ్లను శక్తిగా మారుస్తాయి.
3. కొబ్బరి నూనె వాడకం ద్వారా మీరు తినాలనే కోరికలను తగ్గించుకోగలరు. ఈ నూనెలో కార్బోహైడ్రేట్లు అధికం. కేలరీలు అధికంగా వుండి ఆకలిని నియంత్రిస్తాయి.
4. బరువు తగ్గాలంటే మీ ఆహారంలో కొబ్బరి నూనె తప్పక చేర్చండి. వంటనూనెలలో ఆహారాలు వేయించే బదులుగా కొబ్బరి నూనె లో వేయించి మార్పు గమనించండి.
5. మీ లోని జీవ క్రియ పెంచేటందుకుగాను వ్యాయామానికి ముందు ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనె ఒక గ్లాసు వేడి నీటిలో వేసి తాగితే బరువు కూడా తగ్గుతుంది.
6. కొబ్బరినూనె జీర్ణక్రియ మెల్లిగా జరిగేలా చేసి ఆకలి లేకుండా చేస్తుంది. అంతేకాదు రక్తంలోని బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రిస్తుంది.
7. బరువు పెరగటం, ఆకలి, అలసటలకు సంబంధించిన కేండిడా అనే ఒక ఈస్ట్ ను కొబ్బరినూనె అరికడుతుంది.
8. కొబ్బరినూనెనుండి ప్రయోజనాలు అధికంగా పొందాలంటే, దానిని రీఫైన్ చేయరాదు. స్వచ్ఛమైన కొబ్బరి నూనెను మాత్రమే వాడాలి. కనుక బరువు తగ్గాలనుకునేవారు తమ ఆహారంలో రుచికరమైన కొబ్బరినూనె చేర్చి బరువు, ఆరోగ్యం రెండూ పొందవచ్చు.




# టీనేజ్ అమ్మాయిల్లో థైరాయిడ్ సమస్య



ఇటీవల కాలంలో థైరాయిడ్ సమస్య ఎక్కువగా టీనేజ్ అమ్మాయిల్లో కనిపిస్తోంది. టీనేజ్‌లో ఉండగానే ఈ వ్యాధిని గుర్తించి తగిన పోషకాహారం, వైద్యుడు సూచించిన మందులు వాడినట్లయితే 40-50 సంవత్సరాల మధ్యకాలంలో వచ్చే రుతు సంబంధ వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు. మానవ శరీరంలోని వినాళ గ్రంధులలో ఈ థైరాయిడ్ ఒక గ్రంథి. మన శరీర వ్యవస్థనంతటినీ మెదడు తన అదుపులో ఉంచుకుంటుంది. ఒక ప్రణాళిక ప్రకారం మెదడు తన దైనందిన కార్యక్రమాలను నిర్వహించేందుకు రెండు అత్యంత కీలకమైన వ్యవస్థలపై ఆధారపడుతుంది. అందులో ఒకటి నాడీ వ్యవస్థ. రెండవది వినాళ గ్రంథి వ్యవస్థ దీనినే ఎండోక్రైన్ వ్యవస్థ అంటారు. ఈ ఎండోక్రైన్ వ్యవస్థలో అతి ముఖ్యమైన గ్రంథి థైరాయిడ్ గ్రంథి. సాధారణంగా థైరాయిడ్ గ్రంథి రెండు గ్రంథుల సముదాయం. అవి థైరాయిడ్ గ్రంథి ఒకటి మరొకటి పేరా థైరాయిడ్ గ్రంథి. థైరాయిడ్ గ్రంథి తైరాక్టిన్, (టి 4), ట్రై అయిడో తైరోనిన్ (టి 3) అనే హార్మోన్లను విడుదల చేస్తుంది. పేరా థైరాయిడ్ గ్రంథి పేరా థైరాయిడ్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. కాల్షియం వినియోగాన్ని నియంత్రిస్తుంది. నేడు థైరాయిడ్ సమస్య ప్రతి ఆరుగురు మహిళల్లో ఒకరికి తప్పక ఉంటోందని సర్వేలు సూచిస్తున్నాయి.

వెనకటికాలంలో పోషకాహార ఫలితంగా ఎక్కువగా థైరా యిడ్ సమస్య ఉండేదికాదు. అయితే ఇటీవలకాలంలో ఈ థైరాయిడ్ గ్రంథి అస్తవ్యస్తంగా మారి ఆడవారు, చిన్న పిల్ల లలో ఎక్కువగా బాధపడటం మనం చూస్తున్నాం.

**వ్యాధికి మూలం** : శరీరంలో వ్యాధినిరోధక వ్యవస్థ మనల ను శరీరంలో రోగాలను వృద్ధిచేసే సూక్ష్మక్రిములనుండి రక్షి స్తుంది. అయితే రోగనిరోధకశక్తి తక్కువగా ఉండే అపరిపక్వ ఆహారాన్ని తీసుకోవడం వలన, విషతుల్యమైన ఆహారం శరీ రంలో పంపించడం వలన మనలో రోగ నిరోధక శక్తి నశించి. అంతర్గత వ్యతిరేకశక్తులు అధికం అయ్యాయి. కలుషితమైన నీరు తాగడం, ఆధునిక ఆహారపు అలవాట్లు, వాయుకాలుష్య వంటి ప్రాకృతిక అసహజాలవలన కూడా థైరాయిడ్ సమస్యలు అధికమవుతున్నాయి.చెట్లు నరికివేత ప్రక్రియతో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి కార్బన్ డైయాక్సైడ్ శాతం వాతావరణంలో పెరిగిపోవడం కూడా ఈ సమస్యకు కారణం. ఇటీవల కాలం లో రోగాలను త్వరితగతిన తగ్గేందుకు కొన్నిరకాలైన మందు ల ప్రభావంతో థైరాయిడ్ సమస్య అధికమవుతోంది. అలాగే కొన్నిరకాలైన ఎలర్జీకలి గించే ఆహారపదార్థాలను తెలియకుం డా తినేయడంతో జలుబు,తుమ్ములు,దగ్గు,ఆస్మా, చర్మంకమి లిపోవడం,జుట్టు రాలి పోవడం, కళ్లమంటలు, దురద వంటి వ్యాధుల తీవ్రతను తొలిదశలోనే గుర్తించలేకపోవడం.

**మానసిక ఒత్తిడి** : ఆహారపుఅలవాట్లకు తోడు మనం నిత్యం అనేక సమస్యలతో సతమతం అవుతుంటాం. అధిక ఒత్తిడితో అనేకమానసిక రుగ్మతలకుగురవు తున్నాము. థైరాయిడ్ సమ స్యకు ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ఆర్థిక సమస్య లు, ఇంటి సమస్యలు, బైటి సమస్యలు ఇలా ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయేదాకా అనేక ఒత్తిళ్లకు గురవు తుంటాము. అయితే నేటి ఆధునిక కాలంలో మగవారి కన్నా ఆడవారిలోనే ఈ ఒత్తిడి శాతం అధికంగా ఉండటం గమనార్హం. ప్రతిరోజూ ఇంటిల్లిపాది చాకిరీచేసుకుంటూ తాను కూడా ఆఫీసుకు వెళ్లి మళ్లీ వచ్చీరాగానే వంటపనులు చేస్తూ ఒక యంత్రంలా పనిచేసుకుంటూ పోతున్న ఆడవారిలో మానసిక ఒత్తిడి తీవ్రత అధికంగా ఉండి ఆహారవేళల్లో కూడా నియమ నిబంధనలు పాటించక పోవడంతో థైరా యిడ్ ప్రభావం వారి లో ఎక్కువగా ఉంటోందని తేలింది.

**అయోడిన్ లోపంతో** : అయోడిన్ తక్కువగా ఉండే ఆహారపదార్థాలను ఎక్కువగా తినడం వలన శరీరంలో హైపర్ థైరాయిడ్‌ఏర్పడుతుంది. ఇదిఎక్కువగాఅడవి, కొండ ప్రాంతా లలో నివసించేవారిలో అధికంగా కనిపిస్తుంది. వారు తీసుకు నే ఆహారంలో అయోడిన్ శాతం తక్కువగా ఉంటుంది. అలాగే వారు పండించే భూముల్లో కూడా అయోడిన్ శాతం ఎక్కువ వర్షాల వలన భూసారంతో కొట్టుకునిపోవడం వలన కూడా ఈ సమస్య వస్తుంది.

**థైరాయిడ్ లక్షణాలు** : థైరాయిడ్ లోపం ఉన్నవారిలో చేతులు వణకడం, ఎక్కువ వేడిని తట్టుకోలేకపోవడం, అధి కంగా చెమటలు పట్టడం, గొంతు వాపు, శ్వాసపీల్చుకోవడం కష్టంగా మారడం, అధికబరువు, ఆకలి మందగించడం, కొం దరు అధిక బరువుఉంటారు. మరికొందరు అతిగానూ చిక్కిపోతారు. కొందరు పెద్ద వారిలో బరువు తగ్గిపోవడం, విరేచనాలు కలుగుతుంటాయి. ఆహారం రుచిగాఉండక పోవడం, పల్సు రేటు పెరగడం, మెట్లు ఎక్కలేకపోవడం, మాట రాకుండా ఆయాస పడటం, వాంతి వచ్చినట్లుండటం, కాళ్లు నొప్పులు, కండరాలు బలహీనంగా ఉండటం, అరచేతులు ఎర్రగా మారడం కని పిస్తుంది.

## మహిళల ఆరోగ్యకరమైన ఆహారాలు!



ఆరోగ్యకరమైన ఆహారాలు అంటే సహజంగా పచ్చటి కూరగాయలు, ఆకుకూరలు, తాజా పండ్లు, గింజధాన్యాలు, పప్పులు మొదలైనవిగా వుంటాయి. అయితే, కొంతమంది మహిళలకు 30 సంవత్సరాల వయసు పైబడినవరికి విటమిన్లు, ప్రొటీన్లు అధికంగా వుండే ఆహారాలు కావాలి. వ్యాధులతో పోరాడటానికి, సంతానోత్పత్తికి, ఆరోగ్యకరమైన శరీరంకొరకు వీరికి ఈ ఆహారాలు ప్రధానం. మీరు కనుక 30 సంవత్సరాలుపైబడిన మహిళలైతే, విటమిన్లు, ప్రొటీన్లు అధికంగా వుండే ఆహారాలను మీ రోజువారీ ఆహారంలో తప్పక చేర్చండి.

**30 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఆహారం!**

ఐరన్ అధికంగా - మహిళ ప్రతినెలా తన శరీరంనుండి పిరియడ్ కారణంగా కొంత ఐరన్ నష్టపోతుంది. ఐరన్ తగ్గితే అది మిమ్మల్ని బలహీనపరచి శరీరంలో రక్తహీనత ఏర్పరుస్తుంది. ఐరన్ అధికంగా వుండే ఆహారాలు, అలసట పొగొట్టి, రక్తహీనత, జుట్టు రాలటం, తలనొప్పి వంటివి కలిగించకుండా వుంటాయి. పచ్చని కూరలు, ఆకు కూరలు, బచ్చలి, గోంగూర, బీన్స్ వంటి వాటిలో ఐరన్ అధికం. లివర్, టూనా చేప కూడా అధిక ఐరన్ కలిగి వున్నాయి.

పండ్లు - 30 సంవత్సరాలు పైబడిన మహిళకు పచ్చి లేదా తాజా పండ్లు మంచి పోషకాలనిస్తాయి. వీరికి ఐరన్, కాల్షియం రెండూ ప్రధానం. బొప్పాయి, బఠాణీ, ఆలివ్, స్ట్రాబెర్రీ, ఆరెంజ్, కేన్ బెర్రీలు జంక్ ఫుడ్ బదులుగా తినండి. ఆకలి, అలసటలను వదలాలంటే పండ్లు తినాలి కాల్షియం - విటమిన్ డి, మెగ్నీషియంలతో ఇది వస్తుంది. 30 సంవత్సరాల పైన మంచి కార్బోహైడ్రేట్లు, కొవ్వులు మిమ్మల్ని రక్తపోటునుండి, గుండె జబ్బులనుండి కాపాడతాయి. కొవ్వు తక్కువగా వున్న పాల ఉత్పత్తులు, గోంగూర, బచ్చలి, వేపిన చేపలుసల్మాన్, టూనా, కొవ్వు తక్కువవుండే జున్ను, గుడ్లు, వెన్నతీసిన పాలు , గింజలు తినాలి. జంతు సంబంధిత ప్రొటీన్లు శరీరంనుండి కాల్షియం తీసుకుంటాయి. కనుక వీటిని తగ్గించండి. సాధ్యమైన మేరకు మొక్కల సంబంధిత ఆహారాలు తినాలి.

కొవ్వులు - చెడు కొల్లెస్టరాల్ తగ్గాలంటే మోనోశాట్యురేటెడ్ ఆహారాలు తినాలి. ఇవి గుండె జబ్బులు, రక్తపోటు, షుగర్ వ్యాధి రాకుండా చేస్తాయి. బాదంపప్పులు, జీడిపప్పులు, బీఫ్, ఓట్ మీల్, పస్తా, బ్రౌన్ బ్రెడ్, వాల్ నట్స్, నువ్వులు, గుమ్మడి గింజలు మొదలైనవి మోనో శాట్యురేటెడ్ కొవ్వులు కలిగి వుంటాయి. మొక్క సంబంధిత నూనెలు ఆలివ్ నూనె, కెనోలా నూనె, గ్రేప్ సీడ్ నూనె, అవిసె గింజల నూనె మొదలైనవి కూడా 30 ఏళ్ళ మహిళలకు మంచివే. ఈ వయసు మహిళలు, ఆహారం ఒకటే తీసుకుంటే చాలదు. శారీరక సౌష్టవం కొరకు క్రమం తప్పకుండా కొంత సమయం రోజూ వ్యాయామం కూడా చేయాలి. తగినంత నీరు తాగి శరీరంలోని మలినాలు విసర్జించాలి.

## చర్మం ముడుతలను తగ్గించే 'ఖర్బూజా పండు'

❍ పావుకప్పు ఖర్బూజా పండు గుజ్జులో రెండు టీస్పూన్ల పాలను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని శుభ్రం చేసుకుంటే చర్మంపైన ముడుతలను తగ్గిస్తుంది. అంతేకాకుండా చర్మం కూడా మృదువుగా తయారవుతుంది. ❍ ఖర్బూజా గింజలను ఎండబెట్టి, గింజలపై పొట్ట తీసివేసి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. తరువాత మెల్లిగా మర్దనా చేసుకున్నట్లయితే చక్కటి స్క్రబ్‌లాగా పనిచేసి శ్వేదగ్రంథులను తెరచుకునేలా చేస్తుంది. దాంతో చర్మం చూడగానే ఇట్టే ఆకట్టుకునేలా మెరిసిపో తుంది. ❍ ఖర్బూజా పండు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఈ పండును క్రమం తప్ప కుండా తీసుకున్నట్లయితే ఎసిడిటీ, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో లవణాలు, నీటి శాతం తగ్గటంవల్ల వచ్చే మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను కూడా దూరమవు తాయి. ఈ పండు తొక్కను కషాయంలాగా కాచి కొబ్బరినీటితో కలిపి తీసుకుంటే మూత్ర సంబంధ వ్యాధులు తగ్గుముఖం పడతాయి.

# రెల్లిగెడ్డ ఆధునీకరణతో సాగుకు నీరు

## - శాసనసభాపతి టి.సీతారాం-




శ్రీకాకుళం : రెల్లిగెడ్డ ఆధునీకరణతో ప్రతీ ఎకరాకు సాగునీరు అందనుందని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. పొందురు మండలం తాడివలసలో రెల్లిగడ్డ ఆధునీకరణ పునఃప్రారంభం పనులను శనివారం శాసన సభాపతి తమ్మినేని సీతారాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన డ్యాం వరదల కారణంగా కూలిపోయిందని, దీని వల్ల ఆరు వేల ఎకరాల్లో పంటలు మునిగి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. గతంలో జరిగిన లోపాలు తెలుసుకొని భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు పటిష్టమైన ఇంజినీరింగ్ డిజైన్ చేయించి,ఇప్పుడు పునఃనిర్మాణ పనులను ప్రారంబించామని తెలిపారు. పది కాలల పాటు ఉండాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేశామని, రానున్న సీజనుకే సాగునీరు అందివ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు సభాపతి తెలిపారు. మడ్డువలస రిజర్వాయర్ పనులకు సంబంధించి భూసేకరణ నష్టపరిహారం విషయమై అధికారులు రానున్నారని చెప్పారు.

ఈ పనులు పూర్తయితే ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

రెల్లిగెడ్డ, నారాయణ పురం ఆనకట్టలతో పాటు ఎత్తైన ప్రదేశాల్లో నీటి కోసం పెద్ద ఎత్తున జిల్లాలో ఎత్తిపోతల పథకాల నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు చెప్పారు.అందులో భాగంగా లైదాం, ఖండ్యాం, నందివాడ, తోలాపి, సింగూరు, కంచరాం ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్లు ప్రారంభించి పొందూరు మండలంలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందించనున్నట్లు సభాపతి తెలిపారు. రైతు కోరుకునేది సాగునీరు మాత్రమేనని ఆదిశగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి నిమిషం రైతాంగం కోసం, రైతుల సమస్యలను పరిష్కరించేందుకే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సుజల స్రవంతి ప్రోజెక్టు ద్వారా ఎక్కువ శాతం నీరు లభించిందని, తద్వారా 75 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నామని ఆయన తెలిపారు. వీటితో పాటు వంశధార, నారాయణపురం ఆధునీకరణ పనులు కూడా క్లియర్ కాబోతున్నాయని, ఇందుకు రైతులు కూడా పెద్దఎత్తున సహకరించారని , వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సభాపతి వివరించారు.

ఈ ప్రోజెక్టుల ద్వారా జిల్లాలో అన్ని సీజన్లలలో సాగునీరు అందివ్వనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్.ఈ , డి.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# శారదా పీఠానికి టిటిడి ఈఓ



విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ. స్వరూపానందేంద్ర స్వామి వారిని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో జవహర్ రెడ్డి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీటీడీకి సంబంధించి స్వామి వారితో ఈవో



చర్చించారు. ఈ భేటీలో భాగంగా కొన్ని కీలక అంశాలను స్వరూపానంద స్వామి వారు జవహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. టిటిడి తరపున నిర్వహించబోతున్న కళ్యాణమస్తు కార్యక్రమం మారుమూల ప్రాంతానికి చెందిన భక్తులకు సైతం చేరువ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని స్వరూపానంద స్వామివారు సూచించారు. అదేవిధంగా టిటిడి తరపున గిరిజన గ్రామాలలో నిర్మించడానికి తలపెట్టిన ఆలయాల పని త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జవహర్ రెడ్డి గారికి స్వరూపానంద స్వామి సూచించారు. స్వరూపానంద స్వామి చేసిన సూచనలపై ఈవో జవహర్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారు. త్వరలో వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జగన్ పాలనలోనే యాదవులకు సముచిత స్థానం

**- గ్రేటర్ పీఠం యాదవ మహిళకు కేటాయించడం జగన్ పరిపాలన దక్షతకు నిదర్శనం**

**- సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కేకే రాజు**



సీతమ్మధార : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బడుగు బలహీనవర్గాల పక్షపాతి అని నిరూపించుకునేందుకు జరిగిన గ్రేటర్ మేయర్ పీఠాన్ని బిసి కులస్తుల లైనా యాదవ మహిళకు కేటాయించడం తోనే బీసీల పట్ల జగన్ కు ఉన్న నిబద్ధత ఏంటో అర్థమవుతోందని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకయరాజు పేర్కొన్నారు. యాదవ కులానికి చెందిన ఓ సామాన్య మహిళను అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుంది అన్నారు. ఈ పరిణామాలతో జగన్ పాలనలో యాదవులకు సముచిత స్థానం దక్కిందని ఆయన అన్నారు.

ఇటీవలే జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో వై సి పి అత్యధిక వార్డులలో విజయం సాధించిన సందర్భంగా శనివారం ఉదయం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం మరియు విశాఖ అభివృద్ధి కి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన వలనే జీవీఎంసీ ఎన్నికల్లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొంది మేయర్ పీఠం దక్కిందని, అలాగే యాదవ మహిళలకు మేయర్ పీఠాన్ని ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కి దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు మాట్లాడుతూ యాదవు లలో మహిళకు ఈ మేయర్ ఇవ్వటం పై మేము పూర్తిగా స్వాగతిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం లోని వార్డ్ కార్పొరేటర్ లు,మాజీ కార్పొరేటర్ లు, వార్డు అధ్యక్షులు, గువ్వల చంద్రశేఖర్ యాదవ్, మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ వెంకటేశ్వర తీర్థ మహోత్సవం (పరస)లో పాల్గొన్న కె.కె రాజు



కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వార్డు తిక్కవానిపాలెంలోజరిగిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర తీర్థ మహోత్సవం (పరస)లో ముఖ్య అతిధిగా పాల్గొని శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు. ఈ తీర్థ మహోత్సవంలో జీవీఎంసీ జోన్-5 కమిషనర్ సింహాచలం ,46,55 వార్డు కార్పొరేటర్లు కటుమూరి సతీష్,కె.వి.యన్ శశికళ,మొల్లి అప్పారావు, దుప్పలపూడి శ్రీనివాసరావు,గువ్వల చంద్రశేఖర్, ఆర్.పి నాయుడు, మధు, ఎర్రంశెట్టి శ్రీను,పాలారాజు, రాము, జగదీష్, బి.ఈశ్వర రెడ్డి,యం.డి గౌస్,కె.చిన్నా,లక్ష్మీ ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# చినగొల్లలపాలెం ఇలావేల్పు శ్రీశ్రీశ్రీ గంగాదేవి తల్లి పండుగ మహోత్సవాలు

సబ్బవరం: మండల కేంద్రంలో మేజర్ పంచాయతీ లో భాగమైన చినగొల్లలపాలెం గ్రామంలో జరుగునని ఈ నెల 22,23వ తేదీలలో గంగాదేవి తల్లి గావు పండుగ జరుగునని గ్రామ పెద్దలు శనివారం విలేకర్లకు తెలిపారు పండుగ రోజు ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగునని వారు తెలిపారు మంగళవారం సాయంత్రం నేల డాన్సులు,తప్పిట గుళ్ళు,చిటికెల బజనలతో గ్రామమంతా విద్యుత్ అలంకరణలతో కోలాటములతో అమ్మవారి పండగ అతి వైభవంగా జరుగునని తెలిపారు. ఈ పండగ ప్రత్యేకతలు ఈ నెల 22 నుండి 23వ తేదీ వరకు శ్రీకాకుళం వాస్తవ్యుల వారిచే గావు పాట కథ చెప్పబడునని,23వ తేదీ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు పందిరి దూపుడు కార్యక్రమం జరుగునని 23 వ తేది మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సంతర్పణ జరుగునని 23వ తేదీ సాయంత్రం 5 గంటలకు పాలేటికి వెళ్లే కార్యక్రమం జరుగునని తెలిపారు.

ఈ మహోత్సవమును తిలకించవలసింది అమ్మవారి తీర్థ ప్రసాధములు స్వీకరించవలసిందిగా ఈ కార్యక్రమాలను జయప్రదము చేయవలసిందిగా గ్రామ పెద్దలు ప్రజలు కోరారు.

# పరదేశి మాంబ గుడికి మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు 50 వేల రూపాయల విరాళం




సబ్బవరం : మండలంలోని తవ్వవానిపాలెం గ్రామదేవత అయిన పరదేశి మాంబ గుడికి 50 వేల రూపాయలు వైసీపీ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాస్ గారి తండ్రి బోకం అప్పలనాయుడు విరాళంగా కమిటీ సభ్యులకు అందజేస్తారు మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి కొరకు వినియోగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోకం సోమునాయుడు, ఉపసర్పంచ్ వనం వెంకట రమణ,శ్రీనివాస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ పోలీసుకు మూడు ప్రతిష్టాత్మక అవార్డులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ జాతీయ సంస్థల నుంచి మూడు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకుంది. ఫిక్కీ ఉత్తమ స్టేట్ అవార్డును దక్కించుకున్నట్లు ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ స్మార్ట్ ఇన్నోవేటివ్ పోలిసింగ్ అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఐసీజేఎస్ మూలస్తంభాల అనుసంధాన ప్రతిభకు గాను రాష్ట్రం తొలి స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. ప్రజా భద్రతలో ప్రతిభకు గాను గౌతం సవాంగ్ ఉత్తమ డీజీపీగా ఎంపికయ్యారు. వర్చువల్ విధానం ద్వారా డీజీపీ ఈ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హోంశాఖ మంత్రి సుచరిత ఈ సందర్భంగా డీజీపీని అభినందించారు.

# జపాన్‌లో భారీ భూకంపం.. సునామి హెచ్చరికలు జారీ



టోక్యో: జపాన్‌లో భారీ భూకంపం చోటు చేసుకుంది. ఈశాన్య జపాన్‌లోని మియాగి ప్రిఫెక్చర్ తీరంలో 7.2 తీవ్రతతో శనివారం భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణ సంస్థ పేర్కొంది. ఈ భూకంపం తీర ప్రాంతంలో 37 మైళ్ల లోతులో చోటుచేసుకున్నట్లు తెలిపింది. ఈ భూకంపం తీరం ప్రాంతాల్లో సుమారు ఒక మీటరు దూరంలో తీవ్రమైన సునామిగా మారనున్నట్లు వాతావరణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక, 2011లో సంభవించిన భూకంపం జపాన్‌ను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే.

# బర్డ్ వైద్య శిబిరానికి భారీ స్పందన

**- మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండ పాలెం నుంచి తరలి వచ్చిన ప్రజలు**

**- రాష్ట్ర వ్యాప్తంగా బర్డ్ వైద్య శిబిరాలు టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి**



ప్రకాశం జిల్లా : మార్కాపురం పట్టణంలో శనివారం బర్డ్ ఆసుపత్రి నిర్వహించిన వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. వేలాదిగా తరలి వచ్చిన ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సాయంత్రం 6 గంటల వరకు వైద్య పరీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి.

**రాష్ట్ర వ్యాప్తంగా బర్డ్ వైద్య శిబిరాలు : చైర్మన్**

వైద్యం కోసం ఎవరూ అప్పులపాలు కాకూడదన్నదే సీఎం వైయస్ జగనమోహన్ రెడ్డి లక్ష్యమని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఉద్దేశంతోనే సిఎం రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్ద పీట వేశారని చెప్పారు. టీటీడీకి చెందిన బర్డ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మార్కాపురంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ళ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తున్నారని చెప్పారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేస్తారని చైర్మన్ తెలిపారు. వైద్యులు సిఫారసు చేసిన వారికి కృత్రిమ కాళ్ళు, చేతులు అందిస్తారని సుబ్బారెడ్డి చెప్పారు.

సిఎం వైయస్ జగన్ ఆదేశం మేరకు బర్డ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఇందులోభాగంగా తొలిగా మార్కాపురంలో వైద్య శిబిరం నిర్వహించామని వై వి సుబ్బారెడ్డి వివరించారు. కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్,

ఎమ్మెల్యేలు నాగార్జున రెడ్డి, అన్నా బత్తుని రాంబాబు, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ సి హెచ్ బాల మురళీ కృష్ణ, బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



*ప్రకాశం జిల్లా మార్కాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో టీటీడీ అద్వర్యంలో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమం లో భాగంగా "గుడికో గోమాత" కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి . అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.*

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com